కోటీశ్వరరావు, గూడూరు

జగన్మోహన : ఐదంకముల నాటకము

జాంద్రపేట, గుంటూరు జిల్లా, 1925

Record no. 152

Kōṭīśvararāvu, Gūḍūru

Jaganmōhana : Aidaṅkamula nāṭakamu

Jāṇḍrapēṭa, Guṇṭūru jillā, 1925

Record no. 152

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

కోటీశ్వరరావు, గూడూరు.

జగన్మోహన : ఐదంకముల నాటకము / గ్రంథకర్త గూడూరు కోటీశ్వరరావు. కూర్పు. - జాంద్రపేట, గుంటూరు జిల్లా : సి. బి. దాస్ అండ్ కో., 1925.

(2), II, 66 p. ;18 cm.

Record no. 152

Kōṭīśvararāvu, Gūḍūru.

Jaganmōhana : Aidaṅkamula nāṭakamu / granthakarta Gūḍūru Kōṭīśvararāvu. - 1. kūrpu. - Jāṇḍrapēṭa, Guṇṭūru jillā : Si. Bi. Dās aṃḍ Kō., 1925.

(2), II, 66 p. ;18 cm.

Record no. 152

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB   Date filming began:

శ్రీ

జగన్మాత

గ్రంథకర్త

గా డూ ... కో టీ శ్వ ర రా వు గారు.

మొదటి కూర్పు 1000

ప్రకాశకులు

... దాస్, ...

... పేట,

గుంటూరు జిల్లా

శ్రీ భవాని ముద్రాలయము, ...

1925.

కాపీరైట్ రిజిస్టర్డు

అంకితము.

శ్రీమదగణిత గుణగణాలంకృతుండును, బుణ్యశ్లోకుండును,
వైద్యవిద్యావిశారదుండును, జోతిశ్శాస్త్ర నిపుణుండును,
ఛాయాగ్రహణ తంత్ర విద్యాధికుండును, సర్వజన
సమ్మతుండును, శ్రీమతత్ గూడూరువంశ పయగి
పారావార రాకాసుధాకరుండును,

కీర్తిశేషుండును,

నగు

గూడూరు సుబ్బయ్యగారు.

మదీయ పినతండ్రి

కి

నమస్కారభక్తి పురస్సరముగా అస్మద్విరచిత

జగన్మోహన

నంకితముగా సమర్పించుచున్నాఁడను.

శ్రీ వారి యాత్మకు సర్వేశ్వరుఁడు శాంతినిచ్చుఁ గావుత

ఇట్లు

గూడూరు కోటీశ్వరరావు

పీఠిక.



తే॥ గీ॥ రాత్రి తెగుదల దినమేల ♦ రాకయుండు ?
దినము తెగుదల రాత్రియే ♦ తేరకున్నె ?
పరఁగ సుఖదుఃఖములు గాల ♦ పర్యయమున
నెందు మనుజులఁబొందక ♦ యేల యుడుఁగు ?

సోదరులారా !

నా విరచిత నాటకములన్నియు స్వకీయ "హిందూ మనోరంజని నాటకసభ" వారిచే పలుమారులు ప్రదర్శింపఁబడినవి. నేఁటికి క్రమమున నాటకములన్నియు ముద్రించి యాంధ్రలోకమున కర్పించుచున్నాఁడను. సోదరయాదరణముండుఁగాక. ఈ జగన్మోహన పాతివ్రతల కథయై విలసిల్లి రంగస్థలమునకనుకూలమైన వీరసేనుని సత్యముచేతను మాండవీ మోహినుల పాతివ్రత్యముల చేతను విష్ణుమూర్తి సాక్షాత్కరించి ఘటోదరిచేఁ బ్రాణములఁ గోల్పోయిన జగన్మోహనునకు ప్రాణదానమొసంగి వారలచే స్తోత్రపాత్రుఁడయ్యెను.

తొలుత కథాసరణి యెట్లున్నను తుదకు భక్తిరస ప్రధానమై సత్యమునకు స్థానమై పాఠకులమది కింపు నింపియుండును.

ఈ నాటకమందన్య విరచితములఁ జేర్పకయే ప్రదర్శింపవలెను.

ఇట్లు,

వేజండ్ల, —10—25

గూడూరు కోటేశ్వరరావు.
గ్రంథకర్త.

ఈ నాటకమునందలి ముఖ్యపాత్రలు.




పురుషులు

జగన్మోహనుఁడు	కథానాయకుఁడు
వసంతుఁడు	జ॥ వేడుక చెలికాఁడు
కాపులు	
కాళానలుఁడు	
మంత్రులు	
వీరసేనమహారాజు	
వీర॥ సోదరులు	
విష్ణుమూర్తి	
సేవకుఁడు	

స్త్రీలు

మాండవీదేవి	జగన్మోహనుని భార్య
మోహిని	కథానాయకి
ఘటోదరి	మోహినిని దెచ్చిన రక్కసి



లిఖితరూపకమగు నాయనుమతినిఁ బొందనివారు

ఈ నాటకమును ప్రదర్శింపఁగూడదు

అట్లుగాక స్వతంత్రించినవారు దావాకు పాత్రులగుదురు

వేంజండ్ల, గుంటూరు జిల్లా. } గూడూరు కోటీశ్వరరావు, గ్రంథకర్త.

ప్రస్తావన



(ప్రవేశము: నటుఁడు)

శా. శ్రీ వేజండ్ల పురీశ్వరుండు సతమున్ ♦ జెన్నొందు భక్తాళికిన్
గావన్ గంకణమున్ ధరించి మిగులన్ ♦ గారుణ్యమున్ జూపుచున్
భావాతీతుఁ డనాదిపూరుషుఁడు! గో ♦ పాలుండు! వాత్సల్యతన్
వేవేగన్ శుభదృష్టి మీకు సుమనో ♦ భీష్టంబు లీడేర్చుతన్

ప్రేయసీ: ఇంతజాగేలఁ జేసెదవు? తీవ్రముగ రమ్ము.

(ప్రవేశము: నటి)

ఆర్యా! ఏమి సెలవు?

నటు... నేఁడు "జగన్మోహన" నాటకము ప్రదర్శింపవలయును గదా? నీవు సిద్ధముగనుండి యందర సిద్ధపరచితివా?

నటి... సిద్ధముగనే యుండిరి గాని "జగన్మోహన" నాటకమా నేఁడభినయించ యత్నించినది?

నటు... ఔను.

...ని రచించినదెవరు?

...లియంగవా?

...తెలిసిన నడుగం బనియేమి?

గీ. కలఁడు గూడూరు వంశ్యుండు ♦ ఘనయశుండు
మల్లయార్యుని పౌత్రుండు ♦ మాన్యతముఁడు
అరయ "వేంకటశివకవి" ♦ కగ్రసుతుఁడు
వ్రాసె గోటీశ్వరుఁడు దీని ♦ వాసిగాంచ.

నటి...ఓహో ! కోటీశ్వరరావా ? ఎఱుంగుదు నెఱుంగుదు. ఐన దీనికథావిశేషమేమి ?

నటు...తుదకు పతివ్రతా మాహాత్మ్యము వెల్లడియగును.

నటి...అటులనా ? ఐన ప్రదర్శనార్హమేయగు.

నటు...ప్రేయసీ ! జగన్మోహన మహారాజు గుణవంతుఁడు సుమా !

నటి...గుణవంతుడో గణవంతుడో చాలపొద్దయినది రండుపోదము.

నటు...ఐనగీత మొకటుగ్గడింపు మీ మింట ప్రకాశించుచున్నతేని గూర్చి. పోవుదము.

నటి... గీ॥ సాంద్ర చంద్రిక రాకకై ♦ జనములెల్ల
వేచి సంతసమందుచు ♦ వెదకుచుంద్రు
పాంథులకు నెంతొయీ శశి ♦ పరమవైరి
యతని వర్ణింపఁ దగదింక ♦ మతిదొలంగు.

నటు...సఖీ ! నీకు చంద్రుఁడ హితుడా ?

నటి...అతఁడు పరపూరుషుఁడు—కళంకి—స్త్రీవంచకుఁడు—హితుడెట్లగు ?

నటు...బాగుగనున్నది, లోకోపకారి నెట్లంటివి ? చాలు యింక పోవుదమురమ్ము.

నటి...రండు పోవుదము.

నిష్క్రమింతురు.

ఇది ప్రస్తావన.





శ్రీ

జగన్మోహన

ప్రథమాంకము.

ప్రథమ రంగము—దర్బారు.

[ప్రవేశము: జగన్మోహనుఁడు.]

(అనుబంధము 1.)

[స్వ] ఆహా ! ఏమీ దాని సౌందర్యము ? " జగన్మోహిని " యనఁ దానికేజెల్లును. అరరే ! అది స్వప్నమనుటకు వలను పడునా ? స్వప్నమైన ప్రత్యక్షమును మించునా ? ఔరా ! ఇది భ్రమయో నిజమో తెలియదు. [సంతసమున] ఆహా ! స్వప్నమైననేమి ? దాని చూపులు మరుని తూపులనుమించి నన్ను వంచింపుచున్నవి. నిక్కముగ నా మహిళామణి యమరకాంతయై జనింపవలసినది. ఎన్నివిధములఁ దాని మరచెదమన్నను మరపునకు రాకున్నది. మదనుండిదెయదనని మరింత తొందరగ పుష్పసాయకములచే నన్నుఁ దోలుచున్నవాఁడు. ఇదేమిచిత్రము ? ఆ తరుణినిఁ దలఁచినకొలఁది కళ్లెమూడిన తురంగంబువలె నామది నాకు వశముగాకున్నది. ఏమియుఁదోచుటలేదు. క్షణమొక యుగముగఁదోచుచున్నది. ఇట్టితరి నా మిత్రుఁడైన రాడయ్యెనే ? కారణ మేమైయుం

డును ? అతఁడు సదా వచ్చువేళ మించినదే ! ఆత డుండిన నా కీభ్రమ తొలఁగునుగదా ? మనోహరీ ! లోకమోహన మనోహరరూపిణీ ! ఏల నన్నిట్ల గడుపఱచుట ? సిబిగి కొఁగి లోఁగి నన్ను మారసమరవ్యాపారపారీణునిఁజేసి నా మనో రథ మీడేర్చరాదా ? నన్నిట్లూరట మేలవెట్టెదవు ? ఆహా ! జగన్మోహినీ ! [ఇతరధ్యానమున నుండును]

[ప్రవేశము: వసంతుఁడు]

[స్వ] మహారాజేదియో దీర్ఘాలోచనయందు మునిఁగియున్న ట్లు సూచవఁ గన్పట్టుచున్నయది. ఐనఁ బిలచెదఁగాక (ప్ర) మహారాజా ! జగన్మోహన మహారాజా !

జగ—[ఉలికిపాటున] ఓయీ ! నీయాగమన మెంతసేపైనది ?

వసం—మీ రెద్దియో చింతసేయు సమయమువనే

జగ—రమ్ము. కూర్చుండుము

వసం—చిత్తము. (కూర్చుని) దేవా ! మీమదిఁగల యాలోచనయేమి?

జగ—ఏమున్నది ? ఏమియు లేదు

వసం—ఏమియులేదా ? మీరుదాచినను అది దాగునదికాదు

జగ—సంగడీడా ! నీకడ దాపరమేమిగాని ఒక తరుణీమణి ఆహా ! ఏమి దాని సోయగము ?

ఉ॥ చక్కనిరాచకన్నె నెఱి ♦ జాణత ! నేమనిదెల్పుదున్ ? బళా !

వసం—ఆహా ! ఏమీ దాని సౌందర్యము ? మీరు దెల్పినంతనే నా మేను మంటలెత్తుచున్నది. పిమ్మట ?

జగ—చిక్కితి దానిమాటలకుఁ ♦ జిత్తము చంచలమందెమిత్రమా !

వసం—(స్వ) యున్మాదమెక్కి శరీరమెఱుంగక జరించుచుండె. (ప్ర) తరువాత ?

జగ—నిక్కవమానతీమణిని ♦ నేర్పుగఁ గూడుట లెప్పుడంచు

వసం—ఎప్పుడోయననేల? నేఁడేపోవుదమురండు. చీకటిరోజులు గదా? మీకాటంక మెందుఁగలదు ? మీరు లోనికింజనుఁడు నేను గుమ్మముకడ వేచియుండెదను.

జగ—నా! కెక్కుఁడు తొందరొందెగన♦నెయ్యదిదోచక బేలనైతిఁగా.

వసం—దేవా ! బేలగ నేలగావలెను ? బాలగనైన నెక్కుడులాభము గదా ? ఇది మీ కెఱింగించ నెంతవాఁడను ?

జగ—వసంతా ! నీ వెప్పుడు నింతియె. హాస్యమన్న నాల్కఁ గోసి కొందువు.

వసం—అయ్యో ! నే నాల్కఁగోసికొందునా ? నే నాల్కఁగోసికొన్న మీకిట్టి కార్యములయందు యోచన నెట్లు చెప్పఁగలను ?

జగ—నీ వీ సంభాషణ లింక జాలింపుము.

వసం—ఏమి చేయుమనెదరు ?

జగ—ఏమి లేదు. ఎట్లైన నీవా కన్నెమిన్నను:—

వసం—దేవా ! ఆబిడ యెవ్వరో సాంగముగ దెల్పక యే " నీవా కన్నె మిన్న " యనవెట్లు ?

జగ—వసంతా ! వినుము

గీ॥ కనక మోహనాకారమా ♦ కలికిమిన్న
ప్రాపునకువచ్చి మోహాబ్ధిఁ ♦ బడగవైచె
దానిసోయగ మయ్యారె ! ♦ ధాతయెటులఁ
జేసెనో ? గన నొక్కింతఁ ♦ జెప్పదరమె ?

వసం—అంతచక్కని మానిసియా ? అట్లయిన ముఖ్యముగ మీకుం డవలసినదే. జాలమేల ? ప్రయత్నింపుఁడు

జగ—అదెట్లు లభించుట ?

వసం—ఏల లభింపదు ?

జగ— గీ॥ నిన్నరాతిరి సెజ్జపై ♦ నున్న నన్ను
జెనకి సంతోషముగను ము ♦ ద్దొనరబెట్టి:—

వసం—(స్వ) అదృష్టమన్న నిట్లుండవలయు ? (ప్ర) దేవా ! ఎప్పటి కైన నాకంతటి యదృష్టమబ్బునా ? అట్లు జరిగిన నాకన్నెను మీకే యొసంగెద. ఆపైని ?

జగ— పిమ్మట మనోజభవుకేళిఁ ♦ బ్రీతిదేల్చె
నేమిజెప్పుదు నాయింతి ♦ యొచ్చరికత ॥

వసం—ఇం కేమి రొట్టెవిఱిగి నేతిలో బడ్డది. కాని యిది యంతయు నెప్పుడు జరిగినది ?

జగ—స్వప్నమున.

వసం—సరిసరి స్వప్నమా ? అంతయు నిజమని యెంచుచున్నాఁడను అయినఁ బ్రత్యక్షముగఁ గలయకున్నను స్వప్నమునఁ గలసిరి అదియే పదివేలు. ఎట్లైనను స్వప్నము శుభప్రదమైనది.

జగ—ఐన నిందుల కేమనెదవు ?

వసం—ఇది యెంతో వింతగనున్నది. కలలోఁ గాంచిన కాంతను సెజ్జపై కెట్లు జేర్చగలను ? అది యెక్కువమై—సాధ్యమై—వశమై నామాట వినిన ఎట్లో శ్రమఁబడి మీ సాన్నిధ్యమున జేర్చువాఁడనేగాని ఎండమావులలోని జలంబు దెమ్మన్న నెట్లు తేగలను ? ఇందులకే రాజులయెడ స్నేహ, సేవకా వృత్తులు కష్టమనెదరు

జగ.—వసంతా !

గీ॥ కుముదములనేచు కందోయి ♦ క్రమము, బూర్ణ
చంద్రు నెదిరించు మోము ప ♦ సందు, మేల్మి
మించుగాత్రంబు, వలపుల ♦ ముంచె నన్ను
మోహనాంగి యొయ్యారంపు ♦ ముద్దుఁజూపి.—

వసం—అయ్యా చాలుఁజాలు. ఇంక నీ పురాణముఁ గట్టిపెట్టుఁడు కలలో జరిగిన కార్యము లిలలోఁ జరుగునా ?

[ప్రవేశము: సేవకుఁడు]

దేవా తమ్ము దర్శింప కొందఱు పౌరులు హాజరును గాచియున్నారు.

జగ—శీఘ్రముగ వారిం బ్రవేశపెట్టుము పొమ్ము.

సేవ—చిత్తము. (నిష్క్రమించును)

జగ—వసంతా ! ఏల పౌరుల రాక ?

వసం—ఎవరిగోడవ వారిది. ప్రజలు యీతిబాధలంబడి మీకు మొఱలిడ వచ్చియుందురు

[ప్రవేశము: కాపులు]
(అనుబంధము 2.)

1 కా—దొరా. మంగతేమి ?

గీ॥ కాయకంకులతోఁ బొలాల్ ♦ గ్రాలుచుండెఁ
దక్కనేమంకు ? మృగతతు ♦ లెక్కమీరి
కాలద్రొక్కుచుఁ గొఱలఁ ♦ గలయఁజీరె
నేమిదిని బ్రదికెదమింక ♦ భూమినాథ !—

2 కా—బాబూ ' యేలికా !

ఆ॥ దోసతోటకాడఁ దోడునీడైన నా
తమ్ముడుండ వానిఁ ♦ దఱిమి తరిమి
బట్టిజంపె నిన్న ♦ బాబయ్య సివ్వంగి
యేమిజెప్పు తఱుగ ♦ దేడుపింక ॥—

3 కా—అయ్యా ! ఆలకింపుఁడు.

కం॥ బాబయ్య ♦ భార్యనెప్పుడు
నేబాయకనుందునయ్య ! ♦ నిన్నటితోనే
నాబాకి దీర్చెనయ్యో !
ఈబరి నా చిరుతబట్టి ♦ యీడ్చుకఁబోయెన్ ॥—

4 కా—ప్రభూ ! మేమింక యిందు బ్రదుకఁజాలము

గీ॥ గొఱ్ఱె, మేకల, పశువుల, ♦ గొంకకుండఁ
జిన్నిబిడ్డలఁగూడనే ♦ చింతలేక
కఱుజుమృగములు గాజేసెఁ ♦ గన్నతండ్రి!
కాపురాలీడజేసింక ♦ గడువలేము ॥—

5 కా—దొరా ! మీరొచ్చి ఆ జంతువుల సావగొట్టి మమ్ము రచ్చించాలె లేకపోతే మేమందరం లెగిసి పోవాల్సినోళ్ళమే.

(అందఱు నమస్కరింతురు)

జగ—పౌరులారా ! దుఃఖించకుఁడు, మీకష్టములఁదీర్చ నేఁడే వచ్చెదను. మీరింక మీ నివాసములకుం జనుఁడు. ధైర్యమూనుఁడు.

అందఱు-దొరా ! బేగిరావాలె. లేకపోతే సచ్చామే.
జగ—ఇదే మీ వెంట నంటివచ్చెద. మీరు పొండు.
అంద— చిత్తం బాబూ ! చలవా ?
జగ—మంచిది పొండు.

(కాపులు నిష్క్రమింతురు)

జగ—వసంతా ! కాపుల మొఱలు వింటివిగదా ? జాగుసేయక నర్యాంబునకుంజని క్రూరమృగంబుల రూపు మాపవలెను. నీవును రమ్ము పోవుదము.
వసం—అమ్మయ్యో ! ఆ అడవికివచ్చి—ఆపెద్దపులులను—ఆచిఱుతగండ్లను—ఆ యెలుగుబంట్లను—ఆ జింకలను—ఆకోతులను ఆ కుంజేళ్ళను—ఆ పాములను—ఆ పోదలనుఁజూచి యింక నేను బ్రతుకుదునా ?-మీ రేమన్ననుసరే నే నచ్చటికిరాను. బ్రతికియుండిన బల్సాకుఁదిని పల్లెలలోనైనఁ బ్రాహ్మణార్థము జేసుకొని బ్రతికెదనుగాని:-
జగ—ఓయి వెఱ్ఱివాడా ! ప్రాణమన్న నీకింత తీపియా ?
వసం—ప్రాణముపై తీపిలేనివారెవ్వరు ? అందు నేను పాలచే పెరిగినవాఁడనగుటచే నాకు ప్రాణమన్న మఱింత తీపి.
జగ—సరే. ఇంక నీ ప్రసంగముడుగుము. ఇది జాలమునకు సమయముగాదు.
వసం—చిత్తము.
జగ—సేవకా !

[ప్రవేశము: సేవకుఁడు]

దేవా ! శెలవు
జగ—నారాక దేవేరి కెఱింగించుము. పొమ్ము.
సేవ—చిత్తము (నిష్క్రమించును)
జగ—వసంతా ! రమ్ము పోవుదము.
వసం—చిత్తము. (నిష్క్రమింతురు)

యవనికజారును.

ద్వితీయరంగము—మాండవీదేవి నగరు

[ప్రవేశము. మాండవీదేవి] (ఆసీనయై)

ఆహా! నేఁడెట్టి యమంగళపు కలగంటిని ? ఈస్వప్నఫలమెట్లు ఫలించునోగదా ? నాథా ! ఏమీస్వప్నము ?

గీ॥ దండకారణ్యమునకేగి ♦ తనుకకుండ
వేట సల్పిన పిమ్మట ♦ వేసటంది
యందుసొక్కి నిదురఁబోవ ♦ నతివయొకతె
వచ్చి, మిముగాంచి మోహించి ♦ వదలకుండ
నిజ నివాసమునకుఁ జేర్చె ♦ నిక్కమిదియ ..

అంతనయ్యింతి స్వజనంబుచే మీకిక్కట్టులొదవినట్లును. ఆబిడ మిమ్ము వరించుటచే మీపైఁగినిసి..........హా! దైవమా! చెప్పుటకైన నోరాడకున్నదే ? కట్టా ! ముందెట్లు జరుగునోగదా ? హా! పరమేశ్వరా! ఏమిసేయ నెంచితివి ?

[విషాద మొందుచుండును]

[ప్రవేశము: జగన్మోహనుఁడు]

(లేచి) నాథా! నమస్కారము. ఇయ్యాసనమలంకరింపుఁడు.

(అనుబంధము 3)

జగ—దేవీ! నేఁడేమొకో యొకవిధముగనుంటివి కారణమేమి ? తనుచ్ఛాయతగ్గినది. మోమునంగల కళలుమారినవి, మానసమే లకో విషాదమందినట్లు సూచించుచున్నయది ? నీకెవ్వరేని యపకారంబొనర్చిరా ?— లేక తూలనాడిరా ? చెప్పుమా దురాత్ముల శిక్షించెద. ఆలసింపకుము.
మాండ—నాథా! ఏమియులేదు. మీరాకజాగగుటచే నేమియుండోచక నిట్లుంటిని గాని వేఱులేదు.
జగ—ప్రాణప్రియా! ఇంతమాత్రమునకే బేలవయ్యెదవేమి ? విధివశంబున నిన్బాయుట తటస్థించినచో నీవేట్లుందువు ?
మాండ—ప్రాణేశ్వరా! ఇట్లనవలేమి? అమంగళము ప్రతిహతమగుగాక.
జగ—దేవీ! ఇంకఁ జాగొనరించరాదు. మన పురింగల పౌరులెల్లరు

మృగబాధ భరించలేక గొల్లున నల్లరిపెట్టి యేడ్చిరి. కాన వేట కేగవలయు.

మాండ—నాథా! నేడు వేటవలదు.

జగ—కారణమ్మో

మాండ—ఏమియులేదు- జీవహింస గదాయని.

జగ—అబలా! రాజులకు వేటయేగదా ముదావహము? పోవకుండు టెట్లు? అదియేగదా ప్రజారక్షణము. అదియేగదా పురరక్షణము. ప్రజలఁగాసిఁజెందకుండఁగాచుటయేగదా రాచకార్యము. నేనిదేపోయెద ధైర్యమూని యంతఃపురంబున సఖీజనంబులం గలసియుండుము.

మాండ—నాథా! వలదీకార్యముడుగుఁడు. చెరుగొడ్డి వేడెద.

జగ—కాంతా! నేఁడేమొ వింతగ బల్కుచుంటివి. కారణమేమి? యీ కార్యముడుగుటెట్లు? అంతయు వింతగనున్నదే?

మాండ—ప్రాణేశ్వరా! ఏమని వచింతును? నేడొక యమంగళపు కలగంటిని.

జగ—కలగంటివా? ఏమది వచింపుము?

మాండ—నాథా! మీరు

సీ॥ వేటాడ బోయి బల్ । వేసటఁబడివని
శయనించియున్నట్టి । సమయమందు
కాంత యొక్కతె వచ్చి । కందోయిఁ బొడగాంచి
మోహంబు తలకెక్కి । ముదముతోడ
నిదురించు మిమ్ము నా । నెలఁత సౌధముఁ జేర్చె
తెన్నుగానక మీరు । సన్నుతాంగిఁ
దెరువెయ్యది? యటంచు । దెల్పుమంచని వేడ
మోహించి మిమ్ముల । మోస పుచ్చె
గీ॥ అంత మీరలు చింతించి । యచటనుండి
రాఁదలంచియు జాడ మా । ర్గంబు లేక

నెట్టకేలకు నాకాంత । చెట్టఁబట్ట
నెంచి, శ్రమలెన్నొ బడితిరి । రెంచఁజాల.—

శ్రమలందుటయేగాక తుదకాకాంతవలనఁ బ్రాణములసైతముఁ గోల్పోయినట్లు కలఁగంటిఁ గావున యీ స్వప్నఫలమెట్లుండునో యెఱుంగ. నా మనవి వినుఁడు. నేఁడు వేట కరుగకుఁడు. (బ్రతిమాలును)

జగ—ప్రాణేశ్వరీ ! కలలోని వార్తలు నిజమగునా ? చాలు చాలు మిన్నకుండుము. స్త్రీలు చపలచిత్తులనుమాట నిల్పితివే ? నీ వెన్నివిధములఁ బ్రతిమాలినను నేఁడు వేటకరుగక తప్పదు. యింక నా పయనమున కడ్డుచెప్పకుము.

మాండ—నాథా ! మనవివినరా ?

(అనుబంధము 4)

జగ—ప్రాణకాంతా ! నీ వింక యశుభముల బలుకకుము. నీ వెన్ని విధముల జెప్పినను వినువాఁడగాను. నేనిదే వెడలెద. (లేచును)

మాండ—నాథా ! నే మీ కెదురాడఁజాల. మనవివినుఁడు.

జగ—ప్రియా ! యేలనీకీవెఱ్ఱి ? లోనకుం జనుము. నేనేగెద. (నిష్క్రమించును)

మాండ—అయ్యో ! దైవమా ! నేఁడేమి సేయదలంచితివి ? నాపై దయవహించి నానాథుని మానసమిటు మరల్పి పుణ్యము గట్టుకొనుము.

సీ॥ వినడాయె నామాట ♦ జననాయెవనసీగ
వేటసల్పగఁ నెంచి ♦ వెడలినాఁడు
వలదంచు వెంటనేఁ ♦ గలగంటిననిదెల్ప
దలఁచకుండగనేగె । ధరణి విభుఁడు
హితవాక్యము లటంచు ♦ మతినెంచకనుబోయె
వెతలేమి గల్గునో ? ♦ క్షితివిభునకు
వాదించి యెవ్వరైన ♦ బోధించి యిదిపాడి
గాదంచుఁ దెల్పెడి ♦ ఘనులెవారు ?

గీ॥ కాలకర్మ మదెట్లుగా ♦ గ్రాలనెంచి
యున్నదో ? దెల్పగలవార ♦ లున్నవారె ?
యేమిసేయుదు నికమీద ? ♦ నెవరుదిక్కు ?
సర్వమా దైవకృతముగా ♦ నిర్వహిల్లు.

హా ! దైవమా !

(మూర్ఛిల్లును)

యవనిక జారును.



శ్రీ

జగన్మోహన

ద్వితీయాంకము.

ప్రథమ రంగము—కాళానలుని యాస్థానము.

[ప్రవేశము: కళానలుఁడు మంత్రులు.]

1 మం—దేవా ! మీకింత యాలోచనయేల ?

కాళా—ఏమిసేయుమనెదవు ? తగుకన్నె లభింపకుండుటయే యాలోచన. నీకుమాత్రముఁ దెలియదా ?

2 మం—దేవా ! మనవి.

కాళా—ఏమది ?

2 మం—ఏమియులేదు మీ యప్పగారగు ఘటోదరీదేవి పెంపుడు బిడ్డయగు " మోహినీ " కన్యకన్న సౌందర్యవతులు గలరా? ఆ కన్యను వివాహమాడరాదా ?

కాళా—ఏమో. ఘటోదరీదేవి నాకాకన్యనివ్వ నిచ్ఛగించునో లేదో సందియము. ఇదెట్లు ?

3 మం—లోకేశ్వరా ! ఏమి మీవెడగు ? ఘటోదరీదేవి మీకన్న నెక్కుడు గుణవంతుఁడు- రూపవంతుఁడు- బలవంతుఁడు నగు నల్లునిఁ దేఁగలదా ? మీరామెను మందలించిన మీకిచ్చి పరిణయ మొనర్చదా ? శంకింపక ప్రయత్నింపుఁడు శుభమగు.

కాళా—అమాత్యులారా ! నాకేమియుం దోచుటలేదు. ముందు కార్యక్రమ మెట్లుజరుగునో యెఱుఁగ. మీయుపదేశముఁ గూడ విశ్వసనీయమే. ఐన నాయమను మందలించెద. పైని యీశ్వరానుగ్రహము మీశక్తియుక్తు లెట్లుండునో?—ఆమెను మందలించుటయే కర్తవ్యమా ?

4మం—అసురేశ్వరా ! మీరే స్వయముగ నాయమను మందలించ వలెను. ప్రభుచంద్రమా ! మీయట్టి వీరవిక్రముని కీయక మరెవ్వరి కాకన్య నిచ్చును ? మీపేరు విన్నమాత్రమున లోకములెల్ల నల్లకల్లోల మగునే ? మీభీమాకారము జూచిన మాత్రమున సకల గీర్వాణాధ్యక్షుండగు పురందరుండైన నేమూలనో యొదిగియుండునే ? మిమ్ము మించు వీరుడీ లోకమునఁ గలడా ? ఏమీవింత ?

కాళా—మంత్రులారా ! మీ యుపదేశాను సారముగ నేఁడే మా యప్పయగు ఘటోధరీదేవికడ కేగి ప్రసంగించి యామె యభిమతముం దెలసికొని కాలాను సరణముగ కార్యమున కుపక్రమించెదను. ఇందులకు మీ యిష్టమేమి ?

మంత్రులు—ప్రభువతంసమా ! మీ కెదురాడువారమా ? మీయభిమతమే మా యభిమతము.

కాళా—మంచిది. ఈక్షణముందే పోవవలయు.

మంత్రు—చిత్తము. (అందఱులేచి నిలతురు)

కాళా—మీరునురందు పోవుదము.—మీరిప్పుడు వలదు లే నేవచ్చువరకు నీ యాస్థానమందే యుండి జాగరూకులై మెలంగుఁడు. నేను సత్వరమ వచ్చెదను.

మంత్రు—చిత్తము.

కాళానలుఁడు నిష్క్రమించును.

యవనిక జారును.

ద్వితీయరంగము—ఘటోదరి మందిరము.

[ప్రవేశము:ఘటోదరి] (ఆసీనయై)

(అనుబంధము. 5)

ఏలకోగాని " మోహిని " నానాటికి కృశించి క్షీణించుచున్నది. ఎన్నివిధముల బుజ్జగించి యడిగినను కారణముఁ దెల్పదయ్యో. అన్నపానీయంబులసైతముతనివిదీరభుజింపదు—సంతసముగ నుండదు—యల్లప్పుడు నుద్యానముల విహరించ నిచ్చగించి యందే కాలము గడపును— దీని రూపలావణ్యములఁజూడ ముచ్చటగుటచే దీనిని ఖండించి వండించి దిండిగాఁ దిననైతిని—ఎందఱెందర రాచకన్నెల నిట్లుగాబట్టి యట్లోనర్పలేదు ?—దీనిం దెచ్చిన వేళయేమోకోగాని దీనిపైఁ బ్రేమ చాల నాకునిండియున్నది. దీనిచే నేను జావవలెనో నాచే నిది చావవలెనో దెలియదయ్యో. ఎంతప్రేమ యున్న నేమి? మనసిచ్చి మాటలాడదు—మదమాంసముల వ మాంసాదుల ముట్టకున్నను అన్నపానీయములై: కారణమెఱుంగఁజాల. (యోచించి) ఆహా ! యుక్తవయస్కురాలగుటచే మారసౌఖ్యమను గదాయని యిట్లుగాఁ గుందుచుండె (కొంచెమ కాదు కాదు. " నేరక్కసిచేఁజిక్కితిఁగదా ? యి యేమని " భీతిచే దిగులంది గుండెలు చేతబట్టుకొ కృశింపనోపు. లేకున్న నిట్లేలయుండును ?—తె నేదియులోటొనర్చి యుండనైతినే ?—ఐననింక కొ మిట్లనేఁ జూచెద. అప్పటికిని కపటమును జాపి నుండకున్న నప్పుడే ఖండించి వండించి తిండిగాఁ " ఇది ఘటోదరి " యని యెఱుంగదు. చనువుగనుండ లెక్కసేయకున్నది. (లోనకుఁజూచి) చప్పుడగుచున్న ఆ వచ్చునది మోహినియేనా ? ఐనగానిమ్ము.

[ప్రవేశము: కాళానలుఁడు]

అక్కా! నమస్కారము.

ఘటో—శుభమస్తు. సోదరా! ఇందుఁ గూర్చుండుము

కాళా—అక్కా! మోహిని యేది?

ఘటో—లోననే యుండినది. తమ్ముఁడా! యెన్నఁడును మోహినినిఁ గూర్చి ముచ్చటించవే నేఁడేల దాని నడిగెదవు?

కాళా—కాన్పింపకుండుటచే నడిగితిని.

ఘటో—కాదు కాదు. కారణమేమియో గలదు.

కాళా—ఏమియు లేదు. దాని పేరు జెప్పఁ గోర్కె జనించుటచే నిందువచ్చితిని నందుచే నడిగితిని. ఇందులకు నీయభిమతమేమి?

ఘటో—తమ్ముఁడా! దాని చారిత్రమంతయు వింతగనున్నది—అన్నపానీయంబులుఁ దినదు. మౌనవ్రతము వహించినది ఐనఁ దాని యభిప్రాయముం దెలిసికొని నీకుఁ దెల్పెదను లెమ్ము.

కాళా—అభిప్రాయముఁ దెల్పుటయె కాదు. ఎట్లైన దాని నిర్బంధించియైన నాకుఁ బరిణయ మొనర్పవలయు. నీమాట మీరునా? సామవాక్యములఁ జక్కఁబడకున్న రాక్షసకృత్య మగునని దెల్పుము. “మంచిమాటలకు మామిడికాయలు రాలునా?” యను సామ్యముం దెలుపుము.

ఘటో—నాశక్తి వంచన లేకుండఁగ సామదానముల బోధించెద.

కాళా—మంచిది. అట్లనే జేయుము.

ఘటో—సోదరా! ఇంక నీవు పొమ్ము. దానిం జేరదీసి సర్వముం దెలిసికొనియెద. మన ప్రసంగంబు విననేని కార్యభంగం బగును. ఇప్పటికిఁ బొమ్ము.

కాళా—నేనిదే పోయెద.

ఘటో—మంచిది. పొమ్ము. (కళానలుఁడు నిష్క్రమించును)

(స్వ) ఎట్లుగా నీకార్యభారముం దీర్తును?— అన్నపానీయంబులేనా ఐనరాచకన్నె రక్కసినిఁ బెండ్లియాడ నిచ్చగించునా? ఐనఁ బిలచి యడిగెదఁగాక. మోహినీ! మోహినీ! మోహినీ!

(తెరలో ఏమిపనిగల్గినది?)

ఘటో—నీవిందురమ్ము.

[ప్రవేశము: మోహిని]

అమ్మా! నమస్కారము. నన్నేలఁ బిలచితివి?

ఘటో—రమ్ము. ఇందుఁ గూర్చుండుము.

(మోహిని గూర్చుండును)

ఘటో—బిడ్డా! మోహినీ!

గీ॥ నిద్దురాహారములు మాని ♦ నీవిటుమరి
కుంది కృశియించుటేలనే? ♦ డెందమందు
నిక్కమువఁ దెల్పు మోహినీ! ♦ నీయభీష్ట
మెద్దియో దాఁదీర్చెద ♦ నెలమిగూర్ప.—

ఇట్లుగా శరీరము కృశింపఁ జేసికొనుటచే నేమైన ఫలముగలదా? యిట్లుండిన సౌఖ్యము గల్గునా?

మోహి—అమ్మా! ఏమియు లేదు. ఇది నా స్వభావసిద్ధము.

ఘటో—ఏల యిట్లుగ్గడించెదవు? నీభావము నేనెఱుంగనా?

మోహి—ఎఱింగిన నిట్లడిగెదవేల?

ఘటో—ఎఱుంగుటచేతనే యడుగుట. తెలసెనా?

మోహి—తెలియకేమి?

ఘటో—ఇట్లవివాహితగ నుంటిననియా నీచింత?

మోహి—నీయట్టి తల్లిగల్గ నాకేమిచింత?

ఘటో—ఐన నీవిట్లుండఁ బాడిగాదు. నా వాక్యము[illegible] విశ్వసించి వివాహ మొనర్చుకొనుము.—సర్వసౌఖ్యముల[illegible]ంతువు.

మోహి—తల్లీ! నాకేటికి పెండ్లి?. వలదు లెమ్ము.

ఘటో—అట్లుగాదు, నామాట వినుము. మొదటి నుండియు నీ కదియే రోగము. నీమంకుతనమె నీకగచాట్లు దెచ్చుచున్నది.

మోహి—నామంకుదనమేమి?

ఘటో—పరిణయము వలదనుటయే. వేరొండు గావలయునా? నా సోదరుండగు కాళానలుఁడు నీపై మోహమందియున్నవాఁడు

వానిని గాంధర్వవిధిని వివాహమొనర్చుకొనుము. సుఖించెదవు.

మోహి—గీ॥ వలదు వలదన్న బెండిలి ♦ బలిమి నాకుఁ
జేయ నీకిది న్యాయమే! ♦ జెప్పు? మమ్మ!
రక్కసీంద్రకు రానుతుల్ ♦ రాణులెట్లు
లగుదురో, సందియముమాని ♦ యానతిమ్ము. ?

ఘటో—ఓసీ! నాచేత నెప్పుడు జిక్కితివో యప్పుడే రక్కసివైతివి. ఇంకను రాచబిడ్డనని రాజసముఁ జూపుచుంటివా? ఇంకనైన బుద్ధిఁ దెచ్చుకొని కాళానలునిఁ జేపట్టుము. ఆతఁడు రక్కసుఁడని వేరుగ నెంచకుము.

మోహి—అమ్మా! ఘటోదరీదేవి!
గీ॥ ఎన్నినీతులఁ దెల్పిన ♦ నేమియన్న
బెండ్లియాడ నే వానిని ♦ పేర్మితోడఁ
జంపివైచిన నాకది ♦ సమ్మతంబె
కష్టములడంగు నామది ♦ కిష్టమిదియ.—

ఘటో—నీయెడ ప్రేమఁజూపుటచే ధిక్కరించి పల్కుచుంటివా? నీచాత్మా! నీవు కాళానలుని పెండ్లియాడకున్న నీవీపుడమిపై బ్రతుకఁగలవా? ఇది ఘటోదరియని యెఱుంగవే?

(అనుబంధము. 6)

నీకింక నైదురోజులు గడువిచ్చితి. ఇంతలో సమ్మతింపకున్న నీ రూపము సున్నయగునని నమ్ముము. పైని నీయిష్టము.

(నిష్క్రమించును)

మోహి—హా! దైవమా! తుదకు నాకిట్టిగతిఁ గల్పించితివి? ఈ బిడ తనసోదరుని గాంధర్వమునఁ జేపట్టుమని పట్టుబట్టినది. ఇంక నేనేమి సేయుదును? హా! పార్వతీశా! నన్నేమిసేయ నెంచితివి? నీభక్తురాలనే?—నాకిట్టి యిడుములఁ గల్పింప నీకిదిన్యాయమా? హా! లోకేశా! నన్గావుము.

(మూర్ఛిల్లును.)

(యవనికి జారును.)

తృతీయరంగము: అడవి.

[ప్రవేశము: జగన్మోహనుఁడు, వేటకాండ్రు]

జగ—మృగయులారా!
గీ॥ అడవిమృగముల నన్నింటి ♦ మడియఁజేసి
ప్రజలబాధల మాన్పితి ♦ వారితముగఁ
జాలశ్రమఁజెంది యొడలుఁ ♦ దాళనైతి
నలయికను తీర్చుకొనివత్తు ♦ నరుగుడీక.—
వేట తమకముచే మిగుల నలసటఁ జెందినాడ. గావున నీపథపరిశ్రమదీర్చుకొని మీవెంటనే వచ్చెద నికమీరు పురమునకు పయనోన్ముఖులై మరలుఁడు. అల్లదే గాన్పించును ద్యానమునకుంజని సలిలంబులగ్రోలి యొక్కయామము విశ్రమించి వచ్చెద. మీరుపొండు.

వేట—చిత్తము. శలవు.

జగ—మంచిది. పొండు.

(వేటకాండ్రు నిష్క్రమింతురు)

(స్వ) ఆహా! యేమీ యీ మలయమారుతము? మనమునకానంద మొసఁగుచున్నదిఁగదా? (పైకిఁజూచి) ఔరా! యేమీ యీ భూరుహంబుల సోయగము?

(అనుబంధము 7.)

సత్వశక్తియుతుండగు సర్వేశ్వరుని సృష్టివైచిత్ర్యము వర్ణింప నెవ్వరితరము ఏమీ దీని సోయగము?—ఏమీ దీని లోకోపకారము?

గీ॥ బాటసారులపథవిశ్ర ♦ మంబుబాప
చల్లదనమిడు పందిలి ♦ సరణిమించు
నట్లు, నిర్మించె నాధాత! ♦ చెట్లగుంపుఁ
నౌర! యేమనివర్ణింతు? ♦ నడఁగొబాబగు.

మరియు నిందుగల శుకపికాదిరవంబులు వినుటకు శ్రవణానందమగుచును మనమున కానందమొసగుచున్నయవి. భగవత్సృష్టి వైచిత్ర్యము వింతగదా ? (చెట్లంజూచి) ఔరా !

గీ॥ చక్రవాకమ్ము లొండొండు ♦ సరసమాడు
చున్నవనునట్లు, కూయుచు ♦ నున్నవహహా !
కీరశారికాదంపతుల్ ♦ జేరిపెలుచ
జుంచినక్రీడఁదూగాడు ♦ చుంజెలంగె.—

మరియు నాబహ్మిదంపతుల చిత్రమేమి ? ఔరా !

గీ॥ ప్రణయకోపముజల్లార్ప బ్రణ ♦ తులనఁగ
నారప్రియురాలి చెంగట ♦ జేరి నృత్యం
మొక్కరీతిగ నొనరించుచుండె ధ్వనుల
నెమ్మిపోతులు గన్గొన ♦ నెమ్మిదనర.—

ఈ వనదర్శనముచే సంతసము జనించుచున్నను వేటతమకముచే తనువు బడలి నిస్సారముగ నున్నయది. ఇయ్యరణ్యమావల గోచరించు నందనోద్యాన వనమునజని తనివిదీర సలిలంబులం గ్రోలి శ్రమబాపుకొచ్చుట మేలగు జాగుసేయక పోయెద. ఆ నందనోద్యాన మెవ్వరిదైదె యుండవోపు. ఎవ్వరిదైననేమి ? పోయి విశ్రమించెదగాక. అందు నే విశ్రమించిన నాపై నెవ్వరైన నేరమారోపింతురేమొ ? నేరమారోపించిన యారోపించుగాక పోయి విశ్రమించి హాయి బొందెద.

(నిష్క్రమించును)

యవనిక జారును.





శ్రీ

జగన్మోహన

తృతీయాంకము.

ప్రథమ రంగము—ఉద్యానము.

[జగన్మోహనుఁడు శయనించి ఒకవైపున]

[ప్రవేశము: మోహిని] (విషాదమున)



(అనుబంధము. 8)

(స్వ) హా! దైవమా! తుదకునాగతి యెట్లైనది? లెక్కలేని సఖీజనంబులఁగలసి సంతసముగనుండు నేనీరక్కసిచేఁజిక్కి యేకాకినై [illegible] గుండియలు చేతఁ బట్టుకొని విషాదమందవలసెనే? హా! [illegible]జనకులారా! నావియోగంబెచే మీరెంత గుందుచుం[illegible]? కట్టా రాజహంసలారా! నాచేమెసంగినంగాని [illegible]గ్రోలని మీరలాహారంబులేక నెట్లల్లాడుచుండిరో[illegible]

సీ॥ నవ[illegible]లు మోసి ♦ నన్నుఁగనియు బెంచి
దయనుబ్రోచినతల్లి ♦ దండ్రులార!
[illegible]ఖముల ♦ స్తోకతోనారసి
క్షణముబాయనిచెలి ♦ కత్తెలార !
[illegible]పడకున్న ♦ నీరముల్ గ్రోల[illegible]

గన్గొనుచుండు శుకమ్ములార !
గమనంబునంగల గతిభేదములఁ దెల్పి
యాదరించిన రాజ హంసలార!

గీ॥ మిమ్ములెల్లరఁ బాసి నే సమ్మతముగ
నున్న పాపిని, కటకటా ! ♦ యుర్వియందు
నెయ్యధోగతిఁ దెల్పరే ! ♦ యింకమీద—
నామదిఁ జూడ జచ్చుటే ♦ నయము సుమ్మి.—

అయ్యో దైవమా ! రక్కసి వాతఁ బడీనది మొదలు నర సందర్శనము లేక తల్లాడుచుంటినే ?— నాకు బరిణయ మొనర్ప నాతలిదండ్రు లెంతో యత్నము జేసిరే? గృహిణినై సర్వ సౌఖ్యము లనుభవించెదనని యువ్విళ్ళూరితినే ?— నా కోర్కెలెల్ల వమ్మయ్యె— నా జీవితమునకంతము గలె— సౌఖ్యమా, నా చెంత రాకుము— హర్షమా, దూరమున నుండుము— ధైర్యమా, నీ స్థానము బాయుము— మృత్యు దేవా, నాముందు నిల్చి నీకార్యము నీవు దీర్చుకొనుము. కట్టా! నా జీవితమెంతె దుర్భరమై భూభారమై దుఃఖభాజనమై యీ పుడమిపైనుండిన నేమి మండిన నేమి ? లోకేశా ! అహర్ని శంబులు నీపదభక్తిచే మెలంగు నన్నెట్టి దుఃఖసముద్రమున ముంచితివి ? ఈ నడిసముద్రము నుండి యొడ్డుపట్టి నేను జీవించుదునా ? కల్ల. ఇంక నాత[illegible]సులాది సఖీజనంబులఁ గనులారఁ జూచి సంతసించు భా[illegible] మందభాగ్యరాలికీ జన్మమున లేదుగదా ?

గీ॥ కంటినిండ నిద్దుర మరి ♦ కడు[illegible]
గూడు దిని నెన్ని నాళ్లాయె ? ♦ [illegible]జూడ
నేకరీతిగనున్నదియెను ♦ వాఁకరీతి
గార్చు నన్గాంచి యోదార్చు ♦ [illegible]గలగే ?

అయ్యో ! ఏమీ నా వెడగుఁదనము ? [illegible]చెంత కెవ్వ రైన వత్తురా ? ఒకవేళవచ్చినను జీవము[illegible]పోవుదురా? నిర్భాగ్యురాలనగుటచే బంధు మిత్రులఁ బాసి నేనే దీనికడ నుంటిని. నాకన్న నెవ్వరుందురు ? (రెచ్చపాటున జగన్మో హనుని దెసదిలకించి) ఏమది. ఇందెవ్వరో శయనించినట్లు గాన్పించుచున్నయది. ఏమై యుండును ? మానవుండిందేల వచ్చి శయనించును ? చూచెదగాక (దగ్గరకేగి సంతసమున) ఆహా ! ఏమీ నాపూర్వపుణ్యము ? నేఁడీయుద్యానమందు కన్నులఁగఱవుదీర నొకమానవునిఁగాంచితిని యీతఁడెవ్వఁడో చూచెదగాక. (చూచి) ఔరా ! ఏమీ వీని సుందరాకృతి? "జగన్మోహనుఁడన" నీ యువకునకే జెల్లును. నేనిప్పుడీ తని నా మందిరంబునకుఁ జేర్చెదను (మంత్రోచ్ఛారణ జేయును పెద్ద ధ్వని కల్గును. ఉద్యానవనమంతయు రక్కసి మేడయగును. మోహిని ఒకవైపున నిలచియుండును.)

జగ—(నిద్దుర లేచి దిలకించి నివ్వెరపాటున) (స్వ) ఆహా ! ఏమిది ? అంతయు వింతగనున్నదే? ఇంతకుఁ బూర్వము నేనుద్యాన మునఁగదా శయనించినది ? ఇపుడు మేల్కాంచునంతలో చిత్ర విచిత్రమగు నొక సౌధమురీతిఁ గన్పట్టుచున్నది. ఇది కలయా ?— భ్రమయా ?— లేక నిక్కమా ? నే శయనించిన స్థానమేగాదు. అంతయు విపరీతముగనున్నది ఈ సౌధముం దిలకించ భీకరాకృతిగఁగ పాలపుట్రలచే నిర్మించి యున్నది. ఇదెవ్వరిసౌధమై యుండనోపు ? ఈ లక్షణము గల యీ సౌధముం జూడ రక్కసులదని చెప్పుచున్నయది. (చూచి) అదుగో ! యెవ్వరో తరుణీమణి గాన్పించుచున్నది.

(అనుబంధము 9)

ఔరా ! దాని సోయగము ఏమని వర్ణింతును ? నేవర్ణింపఁ జాల. నేను గాదు. ఆ నలువకైనదరమా ?

మోహి—(దాపుఁ జేరి) ఆర్యా ! మీరెవ్వరు ? ఇందురాగతమేమి? దాపక సర్వముఁ దెలుప వేడెదను.

జగ—తరుణీమణీ! నేనొక భూనాయకుఁడ "జగన్మోహనుఁడ"ను వాఁడ మృగయావినోదార్థమై యడవికిం జని వేటచే గల్గిన యాయాసముచే నిందుఁజేరి శ్రమఁబాయ నిద్రించి మేల్కాంచు సరికీ సౌధమున శయనించి యుండినాఁడను. నాకేమియుఁ దోఁచుటలేదు. అంతయు వింతగనున్నయది. ఇట్లు జరుగుటకు కారణమేమో యెఱుంగఁజాల యీ సౌధమెవ్వరిదో నీవెవ్వరిదానవో కరుణించి తెల్పుము. నీకు పున్నె మొదవు గాక.

మోహి—అయ్యా! కుంభినీధవా! "శరణంటిని" రక్షింపుము. ఆపైని నా యభీష్టమీడేర్చుము. భూకాంతులు శరణాగత బిరుదాంకితులుగదా?

జగ—కాంతా! భీతిల్లకుము. రక్షించెద. నీయభీష్టమేమి? నీ వెవ్వతెవు? సర్వముఁ దెల్పుము.

మోహి—జననాథా! ఈ పురమునంగల "ఘటోదరి" యను రక్కసికి పెనుపుడు బిడ్డను నా పేరు మోహిని యందురు.

జగ—ఐన నేమందువు? పైన వచింపుము?

మోహి—ఏమియులేదు యీ రక్కసి వాతంబడిన నన్నుఁ జేపట్టి కృతార్థురాలఁ జేయుమని ప్రార్థన.

జగ—(స్వ) ఏమి యీవింత? తాను రక్కసియట తన్నుఁ బెండ్లియాఁడి కృతార్థురాలఁ జేయవలయునట. అంతయు వింతగ నున్నదే? (ప్ర) మోహినీ! ఎందైన నిట్టి విపరీతముగలదా?

మోహి—ఇందు విపరీతమేముగలదు?

జగ—అంతయు విపరీతమే.

మోహి—విపరీత మెద్దియో దెల్పుఁడు?

జగ—తెలుపవలెనా? మోహినీ!

సీసమాలిక.

అసురకాంతలఁబట్టి ♦ వసుమతీశ్వరులెందుఁ
బెండిలియాడిన ♦ పేరుగలదె!

మోహి—అసురకాంతలటన్న ♦ పసయేమిలేదె? వి
వాహమాడిన పేరు ♦ పైనఁగలదు

జగ— మనుజభోజనులేద? ♦ మనుజప్రకరమేడ?
సంయోగమెట్టులు ♦ సంఘటిల్లు?

మోహి—మానవస్త్రీనినే ♦ మనుజాశనునియింటఁ
బెరుగుచుంటినిజాలఁ ♦ బ్రేమదనర

జగ— మనుజభామ వటంచు ♦ మదినమ్మునటెంకెట్లు?
రక్కసినంచస ♦ నొక్కియనవె?

మోహి—ఘనరాజపుత్త్రినై ♦ కాలకర్మముచేతఁ
జిక్కి "ఘటోదరి" ♦ శిశునుంటి

జగ— రక్కసులిట్టులఁ ♦ బెక్కురీతులఁబల్కి
నమ్మించి యెంతోమో ♦ సమ్మొనర్తు

మోహి—నీపాదములయాన ♦ నిజముగ రక్కసిన్
గాదు గాదిదియ ని ♦ క్కమ్ముసుమ్ము

జగ— గీ॥ చాలుచాలింక నీమాయ ♦ సంగతులిక
నమ్ముదునెనేనుఁ? జను భవ ♦ నమ్మునకును

మోహి— జనగఁజాల నిన్బాసియో ♦ జనవరేణ్య!
పరిణయంబాడునన్ను సం ♦ భ్రమముతోడ.—

జగ—రక్కసీ! నీసరసము రసవంతముగనేయున్నది. వెడగుకోర్కెఁ గోరకపొమ్ము. చాల తడవైనది. నేపురమునకేగవలెను.

(అనుబంధము. 5)

మోహి—రాజా! నన్నుఁజేపట్టి నాకోర్కెఁదీర్పక నెందులకేగెదవు?

జగ—పురమునకు.

మోహి—ఎట్లేగెదవు?

జగ—మార్గమున.

మోహి—మార్గముఁగలదా? చిక్కునా?

జగ—చిక్కకేమి? మార్గమును మాటుపఱచెదవా?

మోహి—నేమార్గముదాచఁగలదాననైన నీచేనిరాకరింపఁబడుదునా?

జగ—ఆఁ నీరాక్షసకృత్యమంతయు వెలిబుచ్చుచుంటివే.

మోహి—రాజా! పలుమాటలేల? నన్నుఁజేపట్టెదవా లేదా? లేకున్న నిన్నిప్పుడే మంత్రశక్తిచే నిందుండునట్లు జేసెద.

జగ—నన్ను నీవింతేయుంచెదవా? అది స్వప్నగత వృత్తాంతము.

మోహి—స్వప్నగతమో ప్రత్యక్షమోఁ జూడుము.

(మంత్రోచ్ఛారణజేయ లోన పెద్ద ధ్వని కల్గును)

జగ—(స్వ) ఆహా! ఎట్టిచెట్ట సంభవించినది? క్షణములో నెంత వింత జరిగినది? ఈ కాంత రూపలావణ్యములందు రాచ కాంతగను పల్కులనుబట్టిచూడ రాక్షసాంగనగను గాన్పించు చున్నది. ఈబిడ నివాసస్థానమగు నీసౌధము-దిలకించ తల పు రెలచే నమున్పఁబడియున్నది. ఔరా! ఏమీవింత నే నిందుండి నెందుబోదమన్నను మార్గముగనుపించక నేమియుం దోపక చిత్తము తత్తరిల్లుచున్నది. కనులు చీకట్లు గ్రమ్ముచు న్నవి దీని మంత్రోచ్చాటనచే నామానసమల్లకల్లోలమగు చున్నది. (కొంచెమాగి విషాదమున) అయ్యో! నా గ్రహ చారమా!

సీ॥ పౌరు పెల్లరువచ్చి ♦ పలువిధంబుల నన్ను
వేటకురమ్మని ♦ వేడనేల?
వేడినంతనె నేను ♦ వేగవత్తునటంచు
బల్కి యిండ్లకు వారిఁ ♦ బనుపనేల?
బనిపిననేమాయె? ♦ భార్యహితవుమీరి
యడవికి వేటకై ♦ యరుగనేలఁ?
నరిగినేవేటాడి ♦ యలసటఁబడిచాల
నుద్యానవనమున ♦ కుతుకనేలఁ?
గీ॥ నుతికిశయనింపఁ గానేల? ♦ మఱచితనువు
కాలకర్మము నన్నిట్లు ♦ కానకీడ్చె
సుందరుండకురానేల? ♦ జూడనేల?
నింతకతయేల? నాగతి ♦ యిట్లులేల?—

అకటా! వేటగదాయని నమ్మివచ్చిన నెంతమోసముజరి గెను? ఇట్టిదుర్గతికి కారణమా పౌరులేగదా? వారెక్కడనాకు దాపురించిరి? అయ్యో! దైవమా! (రిచ్చపడును) (ప్ర)తరుణీ! దయయుంచి మార్గముంజూపుము నీకు పుణ్య మగును.

మోహి—భూనాథా! నిజమాస్వప్నగతము? నేను రక్కసినిగాను మువ్మాటికినమ్ముము. రాచకాంతనని యింతకుఁ బూర్వమే జెప్పియుంటినే? ఐనను నీమదినమ్మకున్నది. కొంచెమంత యి టురండు రహస్యమంతయు వెలిబుచ్చెదను.

(జగన్మోహనుఁడు సందియముచే నేలంజూచును)

ప్రియా! సందియమేల? రండుసర్వము దెల్లమగును.

జగ—(స్వ) హా! దైవమా! నన్నెట్లుజేసితివి? ఈబిడ జేసినకా ర్యములన్నియు వింతగనున్నయవి నే నిచ్చటనుండి కదలిపోవ కున్న నింకేమిసేయునోగదా? ఎట్లైనగానిమ్ము పోయెద

మోహి—ప్రియా! రమ్ము నేంశయింపకుము.

॥ ఇర్వురు నిష్క్రమింతురు
యవనికజారును,

ద్వితీయరంగము: రక్కసినెడ.

[పునఃప్రవేశము: మోహిని, జగన్మోహనులు]

మోహి-ఆర్యా! స్త్రీలను నమ్మవచ్చునా? [illegible]గదా? అందు నేను రక్కసినిగదా! ఇదె[illegible]

(అనుబంధము 12)

జగ—

ఉ॥ కాంతరో! దెప్పకేల? మరి ♦ కాఁగలకార్యము [illegible]నునే?
స్వాంతమునందు నమ్మకయె ♦ స్వాపముచే వడిఁదూలనాడితిఁ

శాంతముదాల్చి నీమదిని ♦ సర్వవిధంబుల నన్ను బ్రోవు ర
వ్వంతయు నేరమెంచకు మహా ! మృదువాగిజనేత్రి ! మోహినీ !

(అనుబంధము 13)

(పట్టుకొననెంచ మోహిని తప్పించుకొని)

మోహి—గీ॥ నీ సవినయంబులెల్ల నీ ♦ నేర్పులెల్ల
వినియు, కని, సంతసించితి ♦ వేయునేల ?
స్త్రీలనమ్మన ముప్పు చే ♦ కూడునంచు
బల్కియున్న దెఱుంగవే ! ♦ పార్థివేంద్ర—

జగ—ప్రేయసీ ! నీ వాస్తవ మెఱుంగక నిక్కముగ రక్కసివనియే బల్కినాడ. ఇందు నా నేరమేమి ?

(పట్టుకొననెంచ మోహిని తప్పించుకొని)

(అనుబంధము 14)

మోహి—గీ॥ చాలుచాలింకఁ దెలసె నీ ♦ సరసమంత
నన్నుఁ జేపట్టరాకుమో ♦ వన్నెకాడ !
మేరమీరి ముట్టగరాకు ♦ కూరుతోడ
టంచు, నొట్టు బెట్టితిని స ♦ మంచితముగ.—

రాకుమారా ! సాహసించి స్త్రీలను ముట్టదగునా ? ఇదిగో! ఒట్టు. నన్ను ముట్టితివేని శ్రీహరితనయునియాన.—అంతరిక్ష సంచారియగు తమ్ముల వైరియాన.—జింక రౌతుయాన.— సీయాన.—నాయాన.— (తొలగుచు)

జగ—మనోహారీ !

చ॥ నిలువగఁజాలనేను నవ ♦ నీరజలోచన ! మారుబారికిన్
గలిగిన తాపవారినిధి ♦ గట్టునుబట్టగఁజేసి సత్వరన్
బలుమరు మోదమొప్పతిల ♦ బాటిలఁజేసి దయారసంబుపై
జిలికియు, నన్ను ధన్యునిగఁ ♦ జేయుమటంచని నిన్ను వేడితిన్ —

(పట్టుకొననెంచ మోహిని తప్పించుకొని)

మోహి—గీ॥ చాలుచాలింపు మిట్టి వా ♦ గ్జాలమింక
నన్ను ముట్టంగరాకుమో ♦ వన్నెకాడ !
నీదుత్రోవను బొమ్మన్న ♦ వాదులేల ?
సకియ నిటులాడుటలు మంచి ♦ సరసమగునె ?—

సాహసించి స్త్రీ నిబట్ట నుంకించెదవా ?—తరుణియని మనమున శంకింపవా ?— కన్యకయని యెఱుంగవా ?—నీకిమ్మార్గ మెవ్వరు బోధించిరి ?

(అనుబంధము 15.)

జగ—తమ్మికంటీ ! ఏటికీ బెదరింపులు ? తొలుత నన్నుఁ బ్రార్థించి "నన్నుఁ జేపట్టు"మని యుగ్గడించితివే ! యింతలోనే మఱచితివా ? నీకింత పొలయల్కఁ గలుగనని యెఱుంగనైతి. లేకున్న నీతోడి నాకేమిపని ? కలికీ ! నాయెడ ప్రేమానురాగముం జూపి ప్రసన్నురాలవు గమ్మా.

[పట్టుకొననెంచ మోహిని తప్పించుకొని]

(అనుబంధము 16.)

మోహి—గీ॥ కాంతుడా ! నీమదెట్టులో ♦ గనదలంచి
బల్కితిని, వేరుగానెంచు ♦ భావమేల ?
నుండు, రక్కసికింజిక్క ♦ కుండమనము
పోవుదములెమ్ము, పయనమై ♦ ప్రొద్దుగల్గ.—

మనోరమణా ! మనమున శంకింపకుండు. ఎట్టులైన నీ రక్కసిబారినుండి తప్పించుకొని పోవుదములెండు. భీతిల్లక ధైర్యమూనుండు. ఈ రక్కసి మర్మమెల్ల నే నెఱుంగుదును. (తెఱలో) మోహినీ ! మోహినీ ! ఎందుంటివి ?

జగ—రమణీ ! ఆ వచ్చువా రెవ్వరైయుందురు ?

మోహి—రమణా ! ధృతిబొందుము. అదియే రక్కసి. అది యిపుడిచటికే వచ్చును. మీరు నావెంట రండు మిమ్మొకచో రహస్యముగ నుంచెద.

జగ--ప్రియా ! అది నన్నుఁ జంపదుగదా ?
మోహి-ఏమియు భీతిలేదు. ఆలసించక రండు.
17 (నిష్క్రమింతురు.)

[పునఃప్రవేశము: మోహిని.]

అబ్బ! ఈ రక్కసిముండ నాపాల యమదూత యైనదిగదా ? దీనిబారినుండి తప్పించుకొనలేక కుంది కృశించుచుంటిని. నాకీయ్యవస్థ యింకెన్నినాళ్ళుండునో దోచకున్నది. పోవుడమన్న వెంటనంటి చంపునని భీతిల్లుచుంటిని (చూచి) అదుగో ! వచ్చుచున్నది.

[ప్రవేశము: ఘటోదరి]

(చూచి)అమ్మా ! మోహినీ ! ముద్దుబిడ్డా ! నేఁడేమొ సంతసముగ నుంటివి ! కారణమేమి ! అనుదిన మిట్లుండిన నాకెక్కుడు సంతోషముగదా ? (ముద్దిడుకొనును)
మోహి-అమ్మా ! ఏమియులేదు. నాకు వివాహంబొనర్చెదనని నిన్న బల్కితివిగదా ?
ఘటో-ఔను ! ఐన ?
మోహి-అప్పటినుండియు మితిలేని యానంద మందుచుంటిని.
ఘటో-(ఆఘ్రాణించు టభినయించి నలుదెసలం జూచుచు) (స్వ). ఇది యెవ్వనినో క్రొత్తమానిసిని దెచ్చినట్లు నా ఘ్రాణేంద్రియము జెప్పుచున్నది. నిక్కముగ నిట్లే జరిగియుండును. ఐన ప్రేమనువుగ మందలించి గ్రహించెదగాక. ఎన్నడులేని ముఖమున కీవికాసమెట్లుగల్గినది?—అంగమునకంతకును నింత చురుకుదనమెచ్చటిది?—ఇంతసంతసముగ మాటాడుటేల ?—నిక్కముగ నూతన పురుషునిఁ దెచ్చినది ? (ప్ర) అమ్మా ! మోహినీ ! ఎవ్వరోక్రొత్తలు మనయింట నుండినట్లు తోచుచున్నది ఎవ్వరైయుందురు ?

మోహి-ఎవరువచ్చిరి ? ఎవరును రాలేదే.
ఘటో-పోనిమ్ము. వచ్చిన వత్తురుగాక. ఏపురుషునైనఁ బ్రేమించి దెచ్చితివా ? చెప్పుము భయములేదు.
మోహి-తల్లీ ! నీవెఱుంగక నే నెవ్వనిఁ దెత్తును ? అట్లు దెచ్చుటకు నీయాజ్ఞ యుండవలెనుగదా ?
ఘటో-పిచ్చిదానా ! నాయాజ్ఞ యెందులకమ్మా ? యుక్తవయస్కురాలవు—అందు రాచబిడ్డవు—నీకునచ్చినపురుషునిఁ జేపట్టు కర్తవ్యము నీయదికాని యింక నాదేమి పెత్తనమున్నది ? అంతయు నీయిష్టమేగదా ?
మోహి-అమ్మా ! నన్ను నమ్మకుంటివే ? ఇంక నేనేమిజెప్పగలను ? ఈ లోకమున యన్నృతమే నమ్మదగినది. అల్పులనే గౌరవించునది.
ఘటో-(స్వ) ఇది నిజము జెప్పకున్నది. నా మర్మమెల్ల జెప్పుటచే నన్నే మాయజేయుచున్నది. ఇంక దీని నేమిసేయగలను ? (ప్ర) మోహినీ ! నీకొక చక్కనిపురుషునిఁ దెచ్చెదను వానిఁ బెండ్లాడి సుఖించుచు నింటనుండుము.
మోహి-(స్వ) ఓహో ! ఇదేదో యుక్తిబన్నినది. ఇంక నిజముఁ జెప్పకున్న మోసము జరుగును. (ప్ర) తల్లీ ! పరిణయమేల నాకు ? వలదులెమ్ము. నీకేల యీశ్రమ ?
ఘటో-నాశ్రమ కోర్కెజాలనిదానవైన నీ యిచ్చవచ్చిన పురుషునిఁ దెచ్చుకొని నా కన్నులకు విందొసఁగరాదా ?

(మోహిని మాటాడక తలవంచుకొనును)

బిడ్డా ! మాటాడవేమి ? పోనిమ్ము నీవు దెచ్చినవానినే జేపట్టుము. అదియు నాకుసమ్మతమే. అతఁడెట్టిరూపవంతుఁడో—ఎట్టి గుణవంతుఁడో—ఎట్టి యౌవనవంతుఁడో చూడఁ గోర్కెజనింప నిట్లడిగితిని కాని లేకున్న కోరుదునా ? బిడ్డా ! సంశయింపక నీపురుషునిఁ జూపుము. ఏమి మాటాడవు ?

(అనుబంధము 17)

ఉ॥ దాపరమేలఁ జెప్పుము య ♦ థార్థము బిమ్మట జూపు మాతనిన్
శాపథమింతవీడు మతిఁ ♦ గాంక్షదలిర్పగ గ్రోచుచున్న నా
ప్రాపుదొరంగకుండుమిటఁ ♦ బ్రాభవమొప్పగ నిర్భయంబుగాఁ
బాపముసంభవించు నిజ ♦ పద్ధతిఁ దాచితివే నిజాత్మజా !—

(అనుబంధము 18.)

మోహి-[స] ఇది సత్యము జెప్పువరకు విడచునట్లు లేదు. ఐనఁ జెప్పెద సర్వమును కాదైవమే గలఁడు. [ప్ర] అమ్మా ! [తలవంచును]

ఘటో—ఏమది ! చెప్పక మరల మిన్నకుంటివి ?

మోహి-ఏమియులేదు. నీయెడఁగల భీతిచేఁ జెప్పుటకు నోర్వాడకున్నది [మెల్లన] నే నెవ్వనిని దెచ్చియుండలేదు.

(అనుబంధము 19)

ఘటో—నేను నీకు భీతిఁగొల్పుచుంటినా ? పిచ్చిదానా ! నీ కోర్కెఁ దీర్చెదననియే బల్కుచుంటినిగదా ? ఇంక సందియమేల ? సత్యముఁబల్కుము. ఈ భాగ్యమున కింత రద్దియా ?— ఇంత గోలయా ?

మోహి-(తలవంచి) నేటి దివసావసానమున నందనోద్యానమందొక రాకొమరుడు లభించెను. వానిం జేపట్టనెంచి మంత్రోచ్చారణ చేత నీ నిలయముఁ జేర్చితిని. పాప మాతఁ డనేక విధముల మార్గము జూపుమని వేడినను అంగీకరించక నిందే మాటు బుచ్చితిని.

ఘటో—(తొందరగ) బిడ్డా ! తోడ్కొని రమ్ము చూతము.

(మోహిని నిష్క్రమించును)

ఔరా ! ఎంతమాయలాడి? ఎన్నివిధముల బుజ్జగించి మందలించినను సత్యముఁ జెప్పక వేధించినదే? కానిమ్ము. నేఁడే వివాహమొనర్చెదనను మిష బెట్టి నమ్మించి నేటి యర్ధరాత్రి

మంధాతనిఁ గడతేర్చెదను. (ఆలోచించి) ఇక్కార్య మెట్లొనర్తును ? తెలసినది. ఈతని బెండ్లికొమరునిం జేసెదనని బల్కి కాలికిగుర్తుగ నొక కడియముంచి నాజనంబులతోసహా మత్తుగల్లునట్లుగ సారాయము ద్రావించి యందుచే తను వెరుంగకనుండుతరి నాకత్తిచేఁ గుత్తుక నుత్తరించెదగాక. ఇదియే మంచియోచన. ఇందులకొక కడియముం దెచ్చెదగాక.

౨౦ (నిష్క్రమించును)

[ప్రవేశము: మోహిని జగన్మోహనులు.]

జగ—ప్రియా ! ఏది నీ తల్లి ?—ఏమనినది.

మోహి-భూజానీ ! ఆమె యంగీకరించినది. నీవింక భీతినొందకుము. అదుగో ! వచ్చుచున్నది.

[పునఃప్రవేశము: ఘటోదరి.]

(ఇరువురిపై చేతులువైచి) ఆహా ! నేఁడుగదా నాకు సంతసము గల్గినది. బిడ్డా ! ఎంతచక్కనివాని సంపాదించితివమ్మా ! ధన్యురాలవు. పుణ్యురాలవు నీ యందచందముల కీతఁడే దగియుండె. ఇంక జాగొనరించక నేఁడే వివాహమొనర్చెద. జామాతా ! నేటి ద్వితీయయామాంతరమున లగ్నము నిశ్చయించితిని. మరియు మా కులాచారమురీతిగ నిన్నుఁ బెండ్లికొమరునిఁ జేయవలెను గాన నీబంగరు గండపెండేరమును నీపాద మలంకరింపజేతును ముందునకు రమ్ము. ఆలసించక రమ్ము తుమ్మెదరేమొ.

(జగన్మోహనుఁడు ముందుకువచ్చును కాలి కందెవేసి) ఇంక విందారగించ లోని కేగుము. మోహినీ ! నీవును పొమ్ము.

(మోహిని, జగన్మోహనులు లోని కేగుదురు.)

నేఁడు పెండ్లికొమరునను మిషచే గుర్తుగ గాలికి కడియ మొకటి వేసితిని. మత్తుచే శయనించినప్పుడు వీనిఁ గడతేర్చెదను. మరచితిని యీ కడియముంగూర్చి మోహినికి సర్వముఁ జెప్పి


యును. ఆమోసకారి యేమైన కార్యభంగ మొనర్చునేమొ? నేజాగుసేయక మాంసముచేతను సారాయముచేత నందఱి నోడలెఱుంగకుండునట్లుజేసి నాపని నేను దీర్చెదగాక.


(అనుబంధము 20)

ఇది ఘటోదరియని యెఱుంగడు. రాచకుల జాతులకు గుండెలలోని ముల్లనఁ దలఁచదుగాబోలు. నేఁడు వీని కాయువు క్షీణించి యిచ్చటికరుదెంచినాడు. అందువలననే గగన[illegible] చంద్రుడు వీని మరణముగాంచి సాక్ష్యముండవలసివచ్చునని భీతిజెంది రివ్వున పారిపోవుచున్నవాఁడు. ఓరీ! రాజవంశాధమా! వచ్చుచుంటిని.

లోపరు పరుగెత్తును.

యవనిక జారును.





శ్రీ

జగన్మోహన

చతుర్థాంకము

ప్రథమ రంగము—ఘటోదరి మందిరము.

[ప్రవేశము: ఘటోదరి, కాళానలుఁడు, కొందఱు రాక్షసులు.]



ఘటో—సోదరా! తొందరొందకుము. సర్వ [illegible] లారా! నా యాజ్ఞప్రకారము మాం[illegible]సారాయము[illegible] సిద్ధముఁజేసివచ్చితిరా!

రాక్ష—చిత్తము. మీయాజ్ఞప్రకారము మాంససారాయములు మిక్కుటముగ సిద్ధముజేసితిమి. ఏమిశెలవు?

ఘటో—నేఁడు మీకెల్లరకు పండుగఁ జేయదలంచి విందులకై మాంససారాయములఁ దెప్పించితిని. ఇంక మీరతి శీఘ్రంబుగఁ జని మన రక్కసుల నెల్లరఁ దనివిదీర మాంసమును మెక్కి సారాయము గ్రోలునట్లా జ్ఞాపింపుఁడు. ఇదియ నాయాజ్ఞ. శీఘ్రముగ పొండు.

రాక్ష—చిత్తము. శెలవు.

ఘటో—మంచిది. పొండు.

(రాక్షసులు నిష్క్రమింతురు)

తమ్ముడా వింటివే ? మోహిని యొక రాచకుమారునిఁ బెండ్లాడనెంచి యుద్యానమున లభించిన నతనిఁదెచ్చి తననివాసమందుంచినది. అది నేను గ్రహించి యనేకవిధముల మందలించఁదుదకు నిక్కముదెల్పినది. ఏమీ దానిమాయ ? ఐన మిగిలనదేమిలే ? ఒకయుక్తిబన్నియే వచ్చితిని.

కాళా—ఏమది ?

ఘటో—ఏమియులేదు. నేఁడే మీకు వివాహ మొనర్చెదనని నమ్మునటులఁ దెల్పి యాతని జంపుటకు గుర్తుగ నొక కడియము కాలికివేసితిని. అతఁడది యేలయని ప్రశ్నించునేమోయని యిట్లంటిని " మా కులవృత్తిరీతిగ నేఁడీ గండపెండేరమును నీకాలికి దొడగి నిను బెండ్లికొమరునిగఁ జేసెద"నని నమ్మించి యిట్లొనర్చితిని కాని నాకది మిగుల సందియముగనున్నయది.

కాళా—ఇంక నీకు సందియమేటికి ? అంతయు యుక్తియుక్తముగనే డినదిగదా ?

ఘటో—ఆ విషయముఁగూర్చి మోహినికి గుట్టెల్ల జెప్పితిని. అందుచే నదియేమైన కార్యభంగ మొనర్చునేమొ యని శంకించుచుంటిని.

కాళా—అక్కా ! సందియమేల ? రక్కసుల నందఱ నాయత్తపరచి వారికిని వానికిని మత్తుగలుగునట్లుగను సందియము గలకుండునట్లుగను జేసెదఁగాక శలవొసంగుము. పిమ్మట నీకత్తిచే వానికంఠము ద్రుంపుము. ఇదియే మనకు శ్రేయస్కరము.

ఘటో—మంచిది. అట్లనే జేసెద. నీవును రక్కసులం గలసి పరమానందముగ నుండుము. పొమ్ము. నేనును బోయెదను. కార్యము సిద్ధపరచెదను.

కాళా—మంచిది. రమ్ము పోవుదము.

(ఇరువురు నిష్క్రమింతురు)

ద్వితీయరంగము—ఘటోదరీమందిరము లోభాగము.

[ప్రవేశము: కాళానలుఁడు, జగన్మోహనుఁడు, రక్కసులు] (పరుండి)

[ప్రవేశము: మోహిని.]

(అనుబంధము 21.)

ఔరా ! ఎంత మోసకారి ? నన్ను నమ్మించి, చనువుగ నా గుట్టెరింగి తుదకు నా ప్రాణకాంతుని జంపనెంచి కాలికి కడెయమును గుర్తుగ వేసినదే ? ఏమీ దీని సాహసము ?— ఏమీ దీని దుండగము ?—కానిమ్ము. నే నిప్పుడీ రాజమ్మృదుపదంబునకు వేసియుండు నీయందెను కాళానలుని పాదమునకుం దొడగి యాతని నే మడియింపఁజేసెదగాక (వెదకి [illegible]) హా ! ఎంతఘోర మొనర్చినది ! యొడలెఱింగి[illegible] కార్యము సిద్ధింపదని సారాయమును ద్రావి[illegible] నది. అబ్బా ! ఏమీ యీదుర్గా[illegible]నె మత్తు గల్గినది, కారణమేమి ? ఔనౌను. [illegible]కము గలకుండునటుల నందఱఁ ద్రావించినది. ఇంక సావని నేను గావించెద. (రాజు కాలి కాడియముందీసి) ఓ కుటిలాభరణమా ! ఇదివర కెందఱెందఱి ప్రాణములనో హరించియుంటివి. ఇందులకే నా నీ రూప మేర్పడినది ? నీవలనఁగదా యెందరో మోసబోయి ప్రాణములఁ గోల్పోయిరి. ఇంక నేఁడు నీవి కాళానలుని దరికిం జేరి వానిం దిగమ్రింగి నీ యుదరము నిండించుకొనుము. (కాళానలుని కాలికిం దొడిగి) చాల తడవైనది ఘటోదరి యిచ్చటికి రాకముందే నా స్థానమున కేగెద. అవియు మత్తుచే నొడలెఱుఁగయే యున్నది. తన తమ్ముడని విచారించునంతటి శక్తిలో లేదు. ఆ రక్కసి నా యెడగల క్రోధముచే నయనములం దంగారకణముల రాల్చుచు వచ్చి విచారింపకయే కాలియందెను గుర్తించి వానినే ఖండించును.

అప్పటికి దానికిఁగల యుత్సాహ మడంగి విషాద మందగలదు మరియు నే నీ రాకుమారుని మేల్కొల్పి సర్వ మెరింగించి ప్రాణము లుద్ధరించుకొనుట కెందులకైనఁ బొమ్మని యుపదేశించెద. (జగన్మోహనుని జేరి) రమణా! లెమ్ము. లెమ్ము. నీ విచ్చటనుండి యెందైనఁజేరి ప్రాణము రక్షించుకొనుము. లేకున్న ఘటోదరి నిన్ను జంపివైచును. నేనును నీవెంటనే వచ్చెదను లెమ్ము. నీవు శీఘ్రముగఁ బొమ్ము. లెమ్ము లెమ్ము (చేయిబట్టి లేవదీయును.)

జగ—(కాలు చూచుకొని) ప్రేయసీ! నా గండపెండేర మేద?

మోహి-అయ్యో; పిచ్చిరాజా! అంతయు పిమ్మట దెల్పెదను. నీ వెందైన పారిపొమ్ము. రక్కసి యిందు వచ్చువేళ సమీపించినది. అదివచ్చిన ప్రాణము లుద్ధరించుకొనుట దుర్ఘటము. ఇంక నీవిం దుండవలదయ్యా వలదు.

అట్లైన నే నేగెదను నీవు శీఘ్రంబున వచ్చి నన్నుం గలసికొందువా? నన్నంపి నీవిందేయుండెదవా?

మోహి-నేవచ్చెదను నీవేగుము.

జగ—శీఘ్రముగ రమ్ము. (నిష్క్రమించును)

మోహి-అయ్యయ్యో! ఇప్పటికి ప్రియుని ప్రాణ ముద్ధరించితిని యింక నాగతియెట్లు?—నేనెట్లు తప్పించుకొందును?—ఐన ప్రయత్నించిచూచెద. ఇంక జాగుసేయక ఘటోదరిచెంత కరిగి విషయములం దెలసికొని మార్గము బట్టెదగాక.

(తెరలో) (నిష్క్రమించును)

[ప్రవేశము: ఘటోదరి] (ఖడ్గము చేఁబూని)

(అనుబంధము 22)

(చూచి) ఈరక్కసు లెల్లగు సారాతును గ్రోలుటచేతనొడలెఱుంగక మత్తుచేఁ బరుండిరి. ఇందా రాచకుమారుఁడగు

నా వైరి సైతము గలఁడు. వాఁ డెందుండెనో దిలకించవలయు. (వెదకుచు) నడురేయి యగుటచే యంధకారము కన్నులకుం గప్పి నేమియు దృగ్గోచరము గాకున్నది. యీ కాళరాత్రి యందెట్లు గుర్తింతును? తెలసినది. వానిపాదమునకు మరణచిహ్నమునకై యొకయందె వేసితినిగదా! వెదకిచూచెదఁగాక. (వెదకుచు కోపమున) ఓరీ! రాజకులాధమా! నేఁడీ ఘటోదరి యను కాలసర్పము కాటందుచున్నయది. ఈ కాటుచే నీకు మరణము సిద్ధము. దురాత్మా! ఘటోదరి యని నన్నెఱుంగవా?—నన్ను సామాన్యముగ నెంచితివా?—నీబాబులవంటివాండ్ర సాధించి వేధించి సంహరించి వాండ్ర మాంసశకలముల నెల్ల వండించి జిహ్వకురుచిగ దిండితినియుంటిని నీవనఁగ నెంత? నాంబారింబడ్డ స్త్రీ పురుషు లెవ్వరైనఁ బ్రాణిమాలతో మనియుఁడిరా?—ఖడ్గరాజమా! ఇక శాంతినొందకుము—రాజుగదాయని శంకింపకుము—నాయాజ్ఞోల్లంఘన మొనర్పకుము—నీకఱకుఁదనమునుఁ జూపుము—రక్తధారచే నాకన్నులకు విందొనఁగుము—ఇంక జాగొనరింపకుము. (కత్తి జళిపించుచు)

(అనుబంధము 23)

ఇదే నాచే జచ్చితివిగదరా తుచ్ఛ! ఇంకెందేగెదవు?

(కాళానలుని కంఠము నఱకును)

కాళా-అక్కా......చ......చ్చి......:—

ఘటో-(చూచి) హా! తమ్ముడా! ఎంత దుర్మార్గురాలను? నిన్ను బట్టి నీచుఁడగు రాకొమరుఁడుగదాయని గుర్తింపనేరక నరువగా గొంతుకోసిన దుర్మార్గురాలను.—పాపురాలను.—హా! సోదరా! నాకింక గతియెయ్యది?


గీ॥ చేతులారంగ తమ్ముఁడా !. ♦ చెనటివగుచు
జంపియుంటిని నేఁడు నీ ♦ కొంపముంచి
తేమిజేయుదు ? నాగతి ♦ యెట్టులగునో ?
(కోపమున కత్తిదిప్పుచు)
క్రూరుఁడౌ భూపునింభట్టి ♦ గొంతుఁగోసి
కసినిఁ దీర్చుకొనెద, నాదు ♦ కత్తిచేత.—

ఓరీ ! రాజకులాధమా ! ఎందుంటివిరా ? (వెదకుచు) నిన్నిప్పుడే ఖండించి చప్పరించి మ్రింగెద. (వెదకినిలిచి) — ఏమీ మోహినిమాయ ? వాని నెందోఁబంపి ప్రాణము లుద్ధరించినట్లున్నది. కాన్పింపకున్న వాఁడే ? కానిమ్ము. వాఁడెందుండినను బట్టి చంపెదగాక. నా కోపాగ్ని చల్లార్చుకొందు గాక.

(అనుబంధము 24.)

(నిష్క్రమించును)

యవనికజారును.



శ్రీ

జగన్మోహన

పంచమాంకము.

ప్రథమరంగము—వీరసేను నాస్థానము.

[ప్రవేశము: వీరసేనుఁడు, సోదరులు] (విషాదమున)

వీర—సీ॥ చిన్నారిపుత్రినే ♦ నెన్నడుగందునో ?
కన్నులారంగ ని ♦ న్గన్నతల్లి !
తల్లిదండ్రులఁబాసి ♦ యుల్లమందున నెట్లు
గాఁ దల్లడిల్లితో ? ♦ గన్నతల్లి !
అనుఁగుచెలులఁగూడ ♦ మనసెట్టులొప్పెనో ?
కనుమూయునంతలో ♦ గన్నతల్లి !
పరులెవ్వరైనఁ జే ♦ పట్టిరో క్రూరమృ
గంబులు మ్రింగెనో ? ♦ కన్నతల్లి !

గీ॥ కటకటా ! నెప్డుగాంతునో ♦ కన్నతల్లి !
నిన్ను నెడబాసిమనియుంటిఁ ♦ గన్నతల్లి !
కరుణవిడనాడి ననువీడి ♦ కన్నతల్లి !
కన్నవియఁజేసి పోయితా ♦ కన్నతల్లి.—

హా ! సోదరులారా ! ఇంతకాలమునుండి వెదకినను యమునం
గుపుత్రిజాడ దెలియదయ్యె. ఇంక నేమిసేయుదును ? ముద్దు
బిడ్డను బాపినవాడి నిద్రాహారంబులు లేక చపలచిత్తుండనై
జీవచ్ఛవమ్మురీతి నుంటినిగదా ? అయ్యో ! గ్రహాచారమా !

1—అగ్రజా ! చింతింపకుఁడు. ఇంకను వెదకింతము.

2—దేవా ! అంతయు విధికృతము. వగవకుఁడు.

3—సుధీధనా ! యూరడిల్లుఁడు దుఃఖించిన ఫలమేమి ?

4—అన్నగారూ ! శాంతించుఁడు. ఇంకను సాధ్యమైనట్టుల స్వేష
ణార్థమై మరల తగువారలఁ బంపుదము.

5—అగ్రజా ! వగవకుఁడు. బిడ్డ యెందుండినది విచారించెదము.
ఇగ్గదలు సోదరులుండ మీకేమి కొఱంత ?

సీం—అన్నలారా ! ఏ కొఱంతయు లేక నన్నెన్నోవిధముల మన్న
నగ బ్రోచుచు సోదరవాత్సల్యముంచినది నే నేఱుంగనా ?
ఎంత యైశ్వర్యమున్నను—ఎంత గౌరవము జూపినను ముద్దు
బిడ్డ లేకుండుటచే అంతయు గగనకుసుమమట్లు శూన్యమై
గన్పట్టుచున్నది. నా కేమియుఁ దోచుటలేదు. ఇంక నే
మనఁజాల.—

(తెర లో)

వీరసేన రాజేంద్రా ! శరణు ! శరణు ! రక్షింపుము.

వీర—సోదరులారా ! ఎవ్వరీ దీనాలాపంబు లాడువారు ?

[ప్రవేశము: జగన్మోహనుఁడు] (పర్వున)

(వీరసేనుని పదములపైఁబడి) రాజచంద్రమా ! ప్రాణదాన
మొసంగి రక్షింపుము ! రక్షింపుము ! !

వీర—ఓయీ ! భీతిల్లకు. శరణంటివి రక్షించెదదాక. (వీపు చఱ
చుచు) ఓయీ . నీ చిహ్నములెంచ రాచబిడ్డవుగ నున్నాడవె
నీ కెవనివలన ముప్పు చేకూఱినది ? ఎందుకై శరణంటివి ?

నీ చారిత్రమంతయు నిజముగ్గడింపుము. ఇందుఁగూర్చుండుము.

(జగన్మోహనుఁడు కూర్చుండును)

[ప్రవేశము: ఘటోదరి] (బాలింతవేషమున బిడ్డనెత్తుకొని)

(స్వ) ఇదియే మంచి సమయము. ఇత్తరియే వీనినిఁ బట్ట
వలయు. (ప్ర) మహారాజా ! రక్షింపుము ! రక్షింపుము !

(అనుబంధము 25.)

వీర—అమ్మా ! భయమందకుము. రక్షించెదఁగాక నీవెవ్వరిదానవు ?
నీకెవ్వనిచే యాపద సంభవించినది ? సత్యముఁ [illegible]

ఘటో—అయ్యా ! చిత్తగించుఁడు. ఈయన నా ప్రాణకాంతుఁడు
దుర్వృత్తియందుఁ బ్రవేసించి నన్నును యీ పసికూనను విడ
నాడి యెందో బోయెదనని పయనమై [illegible]
ఎట్టిన నా నాథుని దుర్వృత్తిమాన్పి [illegible]
కాపురముఁ గూడఁగట్టుఁడు. లేకున్న నేనెందైన దుమికి ప్రాణ
పరిత్యాగ మొనర్చుకొందును. అందుచే స్త్రీహత్య దోషము
సంభవించి మిమ్ము పీడించును.

వీర—అమ్మా ! స్త్రీహత్యఁగూడఁ బ్రాప్తింపఁజేసెదవా ? శాంతిం
చుము. నీనాథుని విచారించెదగాక. రాజకుమారా ! ఏమిది?
ఇట్లాచరింప భూపతులకుఁ దగునా ?—సరివారు విన్న యప
కీర్తిరాదా ?—యశస్సుబోదా ?—"నావిష్ణుః పృథివీపతిః"
యను సనాతనధర్మ మెఱుంగవా?—ఇట్లుండిన ప్రజలు ప్రభు
వులయెడ భక్తిఁగల్గి మెలంగెదరా?—ప్రాణకాంతను నిష్కా
రణముగ వీడుట యఘంబుగాదా ?—

జగ—అయ్యా రాజచంద్రమా ! ఇది నిక్కముగ నా భార్యగాదు.
నన్నుజంప వెన్నంటివచ్చిన రక్కసి దీనిపల్కులేల విశ్వసించె
దరు ?

ఘటో—తండ్రీ ! అన్యకాంతాలోలుఁడై నాయెడఁ బ్రియము జూపక యుంపుడుగత్తెయే తన ప్రాణమనియెంచి దానినిఁ బ్రేమించి నన్నీ కడగండ్లముంచుచున్నాఁడు.

వీర—భూనాయకా ! అసత్యముగూడఁ బల్కుటనేర్చితివా ?

జగ—అయ్యా ! నే నుగ్గడించిన వచనంబులెవ్వియు నసత్యములు గావు. ఈరక్కసి వచించినవెల్లకల్ల. ఇది నాభార్యగాదు నాపాల మృత్యుదేవత. నాకాంత నా నిజనివాసమందే యుండినది. నే నన్యకాంతాలోలుఁ డనైతినని మీకునమ్మకముకై వచించినది గాని ఇదియంతయు యదార్థము గాదు.

ఘటో—అయ్యా ! ఇతఁడు నాభర్తయేగాకుండిన నేనిట్లురానేల ? పరకాంత లెందైనఁ బురుషులవెంట నంటి యిట్లు వత్తురా ? మీరింకను నమ్మకున్న యీబిడ్డ ముఖవికాసముగాంచి తండ్రి పోల్కియున్నదియు లేనిదియు మీరే గ్రహించఁగలరు. ఇదుగో ! బుడుతఁడు దిలకింపుఁడు. (చూపుచు) అన్నా ? మీ నాన్నయేడీ చూపుము ? (తన చేయిచాటుగ కుఱ్ఱని చేయి చేచూపించును) తండ్రీ ! చూచితివా ? నేఁ జెప్పుటయగాక నోరెఱుంగని పసికూనగూడ తండ్రినిఁజూపుచున్నాఁడు చూచి తిరిగదా ? ఇంక సత్యాసత్యము లెవ్వరు బల్కిరో విచారింపుడు.

వీర—ఆర్యా ! ఇదంతయు చిత్రముగనున్నది. “ ఔనని ” ఆబిడయు “ కాదని ” నీవును బల్కుచుండిరి. ఇందు సత్యము దీయ వలయునన్న కాలయాపనమగునుగాన:—

జగ—దేవా ! మీకును నన్ను జంపఁదలంపే గల్గినదా ? రక్కసులు మాయలమారులగుటచేతను కామరూపులగుటచేతను వారు ధరింపరాని రూపముండదు. మరియు నాకింక సంతానమే కల్గలేదే ఇదెట్లు నమ్మెదరు ?

ఘటో—అయ్యో ! తండ్రీ ! ఎట్లైనఁ దప్పించుకొని పారిపోవనెంచి యీ పన్నుగడఁ బన్నుచున్నవాఁడు. బిడ్డా ! మీనాయన యీయనకాఁడా ? (గడ్డముఁబట్టి తలత్రిప్పును) అయ్యా !

జగమెఱుంగని పసిపాపడే జెప్పుచున్నవాఁడు ఇంకైన నమ్మ రాదా ? ఎట్లో నాకాపురముగూడఁగట్టఁ బ్రార్థించెదను.

వీర—సోదరులారా ! వీరినిఁగూర్చి విచారింప నేమియుం దోచుట లేదు. ఎల్లి సూర్యోదయంబున విచారించెదగాక. నీ రేయి వీరి నిర్వుర నొక్కగదియందుంచుఁడు.

1, 2, 3, 4.—చిత్తము.

జగ—

ఉ. ధీరవరేణ్య! మ్రొక్కెదను ♦ దీనువిప్రార్థనలాలకించి యీ
నీపసనాజ్ఞనీయక య ♦ దీనినిరక్క వెసఁబారఁదోలగా
గోరెదమిమ్ము, భూపమది ♦ గొంకకరక్కసి నన్నుఁజంపనీ
తీరునవచ్చెఁజూడ,భవ♦దీయకృపారసముంచిబ్రోవుమీ.—

కుంభినీధవా ! నావిన్నపమాలకింపుఁడు. ఈరక్కసిని నెందైన వేరుగ నుంచుఁడు. లేకున్న మీవలననీ రేయి నాకు మరణము సిద్ధము పైని మీదయ.

ఘటో—రాజేంద్రా ! ఈతఁడు మాంత్రికుఁడు—కపటవేషధారి—బహు మాయకుఁడు. ఎట్లైన నీ రేయి నన్ను మీచేతవీడి పలాయితుండగుటకు యత్నించి యీ యుక్తిఁ బన్నినాఁడు గాన దేవరవారి శలవురీతిగ నీ రేయి మమ్మిరువుర నొక్కగదియందే యుంచుఁడు. ఎల్లి మీ యాజ్ఞానుసారంబుగ విమర్శించెదరు గాక. అట్లుగాక మమ్ము వేరుపరచిన నీతండేమార్గముననో బోవును. అప్పుడు నాకుఁగల్గిన ప్రియవియోగమునకు మీరే కర్తలు. దాంపత్యమునుబాపినఫల మనుభవింతురుగాన మీ యానతిరీతిగ నీ రేయి నొక్కచోటనే యుంచుఁడు.

వీర—(స్వ) వీరి చరిత్రముంజూడ “ ముందునుయ్యి వెనుక గొయ్యి ” వలె నేమియుం దోపక సంకటమొందవలసి వచ్చినదే ? (ప్ర) రాజకుమారా ! భీతినొందక నీ రేయి నెట్లులో నీమెయును నీవును నే నిర్ణయించిన గృహమందు వసింపుఁడు. రేపు నిజానిజములు విచారించెదఁగాక.

జగ—అయ్యా! విచారింపవలసిన యగత్యమే యుండదు.

వీర—కారణము?

జగ—నే జీవించినఁగదా మీ విచారణ?

వీర—ఓయీ! ఏమీ నీవెఱుగుదనము? నిక్కముగ నీ ప్రాణమునకు
నాప్రాణ మొసంగెదను. చింతిలక పొమ్ము.

జగ—అయ్యా! మీ యాజ్ఞకు తిరుగులేదా? మనవి.

రా గా వ తా ర సీ స ము.

జగ—

మోహనాకారిణి ♦ మోసంపు మాటలు
నమ్మునట్లుగఁజెప్పె ♦ నయ్యజుమ్ము
కన్నడమానినన్ ♦ గాచి రక్షించుము
శరణంటి ధారుణీ ♦ శ్వర! నిజమ్ము
భైరవీపతిసాక్షి ♦ ప్రాణీఁదీయఁగఁబూని
వచ్చినరాక్షస ♦ వనితజుమ్ము
భూపాలచంద్ర! నీ ♦ ప్రాపుఁజేరినవాఁడ
నీటపాలనుముంచ ♦ నీవె జుమ్ము

గీ॥ భూరికళ్యాణుఁడంచు నిన్ ♦ బురజనమ్ము
స్తవ మొనర్చుచునుండ్రు నీ ♦ సద్గుణమ్ము
ఇట్టి చిత్రంబు జరుగునం ♦ చెఱుగఁజుమ్ము
అయ్యయో! మీదగతియెట్లు ♦ లౌనొజుమ్ము—

గీ॥ వెడలుచున్నాఁడ మీయాజ్ఞ ♦ విడువలేక
రక్కసికి వాంఛఁదీర్పఁగా ♦ రాముబలిని
యిచ్చియున్నార లీరింక ♦ నిచ్చతోడ
బోవుచున్నాడ యమపురి ♦ భూపతీంద్ర.—

సీ॥ కరము రేబవలులు ♦ గాలంబుజరుపుచు
సర్వమారయు సూర్య, ♦ చంద్రులార!
దివమందుగనరాక ♦ జవమునరాతిరి
నిక్కముగనుపించు ♦ చుక్కలార!
మీరకుండజగంబు ♦ తీరుగా నడిపించి
గ్రాలుచుండిన నవ ♦ గ్రహములార!
సకలజనాళికి ♦ సౌఖ్య మొసఁగి చాల
గరుణించు భూనభః ♦ కాంతలార!

గీ॥ రక్కసిట్టులు ననుజంప ♦ నిక్కువముగ
వచ్చుచున్నది తెలియఁగరే? ♦ నిశ్చయముగ
మీర లెల్లరు బ్రోవు డ ♦ మేయమాని
గోడ్రమొక్కెద వేడెద ♦ గొనుఁడు.

వీర—అయ్యా! భీతిల్లకుఁడు. సోదరులారా! వీరి నిరుపుర సీరేయి
భద్రముగనుంచి తగువాండ్ర గానలుంచుఁడు.

1, 2, 3- చిత్తము.

ఘటో-(స్వ) ఇప్పటికి నాకోర్కె దీరినది. ఈ రేయి నెక్కడ క్షణ
ములో వీని సంహరించి నాకసిఁ దీర్చుకొనియెద.

1, 2, 3-అయ్యా! రండు పోవుదము.

జగ—చిత్తము.

(అనుబంధము 26)

(1, 2, 3. జగ, ఘటో నిష్క్రమింతురు)

వీర—గీ. (స్వ) ఎట్టివార్తను విందున ♦ దేమొ రేపి
కేమి దోపకనిటుఁజేసి ♦ తీడ వీని
భార్యగాకున్న నీతఁడు ♦ ప్రాణములను
బాయు, రక్కసిచేనిల ♦ బాపమకట.—

హా! దైవమా! ఈతని జీవితమెట్లుగానున్నదో గదా? పుత్రికా వియోగముచే నేమియుం దోపక నిట్లాజ్ఞాపించితిని. దైవమా! సర్వమునకు నీవేభారకర్తవు. ఏమిసేయ నెంచితివి?

(యవనిక జారును)

(ప్రవేశము: ఒక పౌరుడు)

పాపము వీరసేన రాజేంద్రుడొక రాజునకును నంతని భార్యకుం గలిగిన వివాదము దీర్పనెంచి "రేపు గడువు ... రేయి నొకయింట నుండుడు" మని యాజ్ఞ నిచ్చి రాత్రి వారి నిరువుర నొక గృహమందుంచిరట. ఆ స్త్రీ పాపమాతని భార్యగాదట. "తన్ను జంపవచ్చిన రక్కసి" యనియుం దాని చెంత నన్నుంచవలదనియుం జెప్పుచు ననేక విధములం బ్రార్థించెనట అదియెల్ల రాజు పెడచెవినిం బెట్టి వినక నతని యాజ్ఞానుసారము జరుపుటచేత ఆ స్త్రీ రూపధారియగు రక్కసి యర్ధరాత్రమున నారాజకుమారునిం దెగటార్చి రివ్వన మిన్నునకెగసి కేకలు వేయుచుపోయెనట. అయ్యో! ఎంత ఘోరము?— ఎంతపాపము?— ఎంతదారుణము?— ఈ వార్త తెల్లవారకమునుపే పట్టణమంతయు వ్యాపించినది ఒక్క పట్టణమేమి? దేశమంతయుం బ్రాకినది. కట్టా! ఏమీ రాజుల పరిపాలనము? నిక్కము విచారింపరుగదా? శక్తి స్వరూపిణియగు నా స్త్రీ మాయపల్కుల నే విశ్వసించెను. కనుకనే రాజులకు కర్ణములే కన్నులనియు కన్నులు సున్నలనియు పెద్దలు చెప్పుకొందురు. దురాత్ములగు నిట్టి స్త్రీలకతన నేలోకమంతయు నాశనమగుచున్నది. ఔరా! ఏమి తుచ్ఛులగు స్త్రీలమర్మములు?— ఆహా! ఆరాచకుమారుడు నెందుంచిరో పోయి చూచెదగాక.

(నిష్క్రమించును)

రంగము—రాజవీధి.

[ప్రవేశము: ఇర్వురు బ్రాహ్మణులు.]

1 బ్రా-అయ్యా! నీప్రయాణ మెచ్చటికి? చాల దూరమునుండి వచ్చుచున్నట్లున్నది.

2 బ్రా-ఔను! ఇచటికే వచ్చితిని. మీ రెచ్చటికేగెదరు?

బ్రా-మా దీపట్టణమే. ఊరక రాజవీధిని బోవుచుంటిని ఏమైన విశేషములున్న దెలియునని.

2 బ్రా-ఈపట్టణమున జరిగిన విశేషములు మీకుం దెలియలేదా?

1 బ్రా-తెలియలేదు. మీరెఱింగిన దెల్పుడు వినవేడెద.

2 బ్రా-(అటునిటుచూచి) ఎవరు లేరుగదా. మీ రాజు రెవరినో బలాత్కారముగ నొక స్త్రీచే జం..... —

(నోరు మూసుకొనును)

1 బ్రా-ఏమయ్యా! సాంతముగ జెప్పక నోరుమూసికొంటివి?

2 బ్రా-ఈ వార్త నిజమో అబద్ధమోనని వెనుకాడుచుంటిని.

1 బ్రా నిజమేనని జనులనుకొన అదేజూడ నేనును బయలుదేరితిని.

2 బ్రా-ఏల యీ డాంబికపుమాటలు? నేడతనికి బ్రేతసంస్కారమాచరింతురటగదా? నిజమేనా? మీ రచ్చటికే పయనమట్లున్నది.

1 బ్రా-ఔను. నీవును నచ్చటికే వచ్చెదవా?

2 బ్రా-ఇంకెచ్చటికనుకొంటివి? ఎంతో దూరదేశమునుండి పెద్దయాశతో నిచ్చటి కేగుదెంచితిని. ఏమైన రాజు చెయ్యిజారనిచ్చునా?

1 బ్రా-మననోరుజారిన వారిచెయ్యి వెంటనే జారును. విచారణయేల?

2 బ్రా-కాదయ్యా! సంస్కార మాచరించునపుడు దానములిత్తురు గదా? అది నే ననునది.

1 బ్రా-పోవుచుంటిమిగదా? ఇంతలో నింత తొందరేల? అచట తెలియుదా?

2 బ్రా-బ్రాహ్మణుల కెట్లైన లాభమే?

గీ॥ చచ్చినను పుట్టినను గాని ♦ సరసమాగ
భూసురుల పంటబండు నీ ♦ పుడమియందు
బ్రాహ్మణులకన్న నెక్కుడు ♦ వారలెవరు?
పుట్టినను బ్రాహ్మణునియింటఁ ♦ బుట్టవలయు.—

1 బ్రా-ఏమిలాభము?

2 బ్రా- గీ॥ చచ్చిపోయిన పత్తరల్ ♦ వచ్చుజుమ్ము
బ్రదికినను శుభకార్య ♦ పద్ధతులను
దక్షిణలు తండులీయముల్ ♦ ధరణిసురుల
కిచ్చుచుందురందరు భువి ♦ నిచ్చదీర
పుట్టినను బ్రాహ్మణునియింటఁ ♦ బుట్టవలయు.—

గ్రామములో చచ్చినను లాభమే. పుట్టినను లాభమే. శుభమైన లాభమే. యశుభమైన లాభమే. వేయేల యెట్లైనను మన మామూలు పత్తర తప్పదుగదా?

1 బ్రా-ఎంతవాడవయ్యా! ఎంతయూహ గలదయ్యా! ఇంక తీవ్రముగ రమ్ము దూరదేశమునుండి వచ్చితిరి. అచట కార్యాంతమైన మనకు నిస్సారమగును. రమ్ము.

(నిష్క్రమింతురు.)

ద్వితీయరంగము—వీరసేనుని యంగణము

[ప్రవేశము: వీరసేనుఁడు, తమ్ములు] (విషాదమున)

వీర—సోదరులార! ఎంతమూర్ఖుడను?—ఎంత పాపుఁడను?

చం॥ బలిమినిఁబట్టి చంపితిని ♦ బాతము సంభవమందె నక్కటా!
చెలియనినమ్మి రక్కసినిఁ ♦ జేర్చితి రాసుతుతోడ నెంచకన్
బాలియగఁజేసెనాకు మతి ♦ భూపకుమారుని నేమిసేయు దీ
కలియ... గుర్యశము ♦ గల్గెగదా? యికనేమిసేయుదున్.—

అయ్యో! నేనెంతపాపాత్ముఁడను?—ఎంతకఠినాత్ముఁడను? అక్కటా! మాయవేషధారిణియగు రక్కసి మాటల నిజమని యెంచి సదాశీలుఁడును—రూపవంతుఁడును—యౌవనవంతుఁడును—భీతావహుండునై వచ్చి శరణుఁజొచ్చిన రాకుమారుని జాలివాక్యములాలించకపోయితినే? కటకటా! నారాకూనను వేరుగనుంచిన నాతఁడు మనియుండునుఁగదా? క్రూరకర్మ మొనర్చితిని—కులనాశనము జేసితిని—(రక్కసినుద్దేశించి) ఓసీఘాతకీ! నీవు మృత్యుదేవతవని యెఱుంగనైతినే?—మహామారివని తలంపనైతినే? రాకుమారుని జక్కడంచ వచ్చిన రక్కసివని యెంచనైతినే?—హా! పాపినీ! యకారణంబుగ సదయహృదయుఁడును. శాంత స్వభావుఁడునగు భూకాంతుని చేతులార నీకు బలియొసంగితినే?—అయ్యో! మిమ్మిరువుర నొక గృహమందుంచునట్టి మాఢ్యము నాకేల జనించినది? హా! భూనేతా! నేనును నీవెంటపయనమై వచ్చుచున్నాఁడను. నన్ను నైతము నీలోఁ గలుపుకొనుము. సోదరులారా! యాభూపాలునిఁ బలిమినిజంపించిన నేనింక మనియుండనేల? నేనును వానిననుసరించెద.

1 — అగ్రజా! ఇంత తెగువఁదగునా? కాలముఁ దీరినవా రెల్లరుఁ జచ్చుట మీ రెరుంగరా? 'తనువులు స్థిరములుగావనియు.

ఎండమావులలోని జలంబులరీతిగ చిత్ర విచిత్ర చర్యలతో నీ ప్రపంచనటన జరుగుచుండె' ననియు పలుమారు మాకు బోధించుచుండిరే ? ఇట్టి ధైర్యశాలులగు మీరిట్లు జేలరీతిగ నుగ్గడించ మేమేమి నుడువగలము ? సర్వమెఱింగిన మీరిట్లు చింతనొందదగునా ?

వీర — సోదరులారా ! ఈ రాజునకు ప్రాణాపకారమొదవిన " నీ ప్రాణములకు నాప్రాణ మొసగెద "నని బల్కియుండినాఁడ. ఇప్పుడిందులకు తప్పిచరించిన లోకులచే అపకీర్తి నిందం పాలగుదును. ఛీ ! నేనింక జీవించియుండుటకన్నఁ జచ్చుట యే శ్రేయము. సోదరులారా ! మీరింకఁజని యా భూకాంతున కగ్నిసంస్కార మాచరింపఁదగు యత్నము లొనర్పుఁడు నే నాతనితోడ సహగమన మొనరింతును. ఇంక జాగొనరింపక పొండు.

— అగ్రజా ! ఇట్టి ఘోరకార్యమున కెట్లు సాహసింతుము ? మరియు:—

వీర —తమ్ములారా ! నా యాజ్ఞమీరి జరించెదరా ? ఇది రాజాజ్ఞ గదా ? ఇందులకు మారుబల్కరాదు.

1,2,3,4—చిత్తము. అట్లనే యొనర్తుము.

(నిష్క్రమింతురు)

వీర —[స్వ] హా ! ఏట్టిగతి చేకూరినది ? దైవమా ! నా పాపమున కంతులేకుండఁ జేసితివిగదా ? నాయట్టి పాపుఁడీలోకమున నుండియేల ? హా ! లోకనాథా ! (మూర్ఛిల్లును)

యవనికజారును



తృతీయరంగము—అడవి—మండుచున్న కాష్ఠము.

[ప్రవేశము: వీరసేనుఁడు] (విషాదమున ఇరువైపుల)

ఉ॥ పావకనిన్నుఁజేరమది ♦ బార్థనసల్పుచునుంటినయ్య ! నీ
భావమునందు వేరుగను ♦ బాపుఁడనంచని యెంచకయ్య ! యా
పావకుడిందు సాక్షిగను ♦ భస్మమగున్నటుజేయుమయ్య ! నక్
ప్రోవుమటంచుఁ గోరితిని ♦ బొంపిరి నిశ్చలబుద్ధి నిల్పితిక్.—
ఇంకఁ జాగొనరింపక కృశానునిఁ జేరెదను.

అగ్నిలో దుముకఁ ప్రయత్నించును.

[ప్రవేశము: మోహిని, మాండవీదేవి.] (విషాదమున) ఇరువైపుల

(అనుబంధము 2.)

మోహి— గీ॥ అయ్యో ! నన్నిట్లుబాసి రవ్వంతలోన
చితిని జొరనెంచితీవు నాఁగ తియదేమి ?

మాండ— యేనుసేతను మీతోడ ♦ నేగుదాన
సత్యమీమాట మీపద ♦ సాక్షి ! నేఁడు.—

(వీరసేనుఁడు నివ్వెరపాటునఁ జూచుచుండును)

మాండ-ఓ జనార్దనా ! నాకింక పతిభిక్ష పెట్టుము. లేకున్న నేనీ కృశానువిఁజేర నిశ్చయించియుంటిని. ఆపద్బాంధవా ! మాధవా ! సత్యభామాధవా !

సీ॥ శరణన్న ద్రౌపదిక్ ♦ సరగునఁ గని నీవు
వలువ లొసఁగినట్టి ♦ వార్త లేదె ?
శరణన్న మానుల ♦ సమితినిబ్రోవఁద
ల్చి, రక్కసులను ♦ ద్రుంచ లేదె ?
కరిరాజు మొఱలిడఁ ♦ బరుగున జనుదెంచి
దుముకుచు ముసలిని ♦ దునుమ లేదె ?

దాక్షిణ్యమొగిలేకఁ ♦ దండ్రి బెట్టిన కష్ట
ములగాంచి ప్రహ్లాదు ♦ బ్రోవలేదె ?
గీ॥ యార్తనై నిన్ను ధ్యానింతు ♦ నబ్జనేత్ర !
యస్మదీయ దుఃఖము బాపు ♦ మయ్య ! కృష్ణ !
మాకు పతిభిక్ష పెట్టుమ ♦ స్తోకమతిని
వేడుచుంటిమి నిన్నిదే ♦ వేయుగతుల.—

మోహి-ఓ పరమేశా ! రమేశా ! జగదీశా !

సీ॥ కరిరాజ సంరక్ష ! కౌస్తుభమణివక్ష !
పాండవపక్ష ! గర్వారిపుశిక్ష !
భక్తజనోద్ధార ! పరమార్థ సంచార !
హరి ! మోహనాకార ! యఘవిదూర !
మునిజనమందార ! కనకవసనధార !
మా మనోహర ! హేమగిరిధీర !
నీలనీరదగాత్ర ! నీరజదళనేత్ర !
క్రూరదానవజైత్ర ! కుతలమిత్ర !
గీ॥ నందగోపాల ! శ్రుతిజాల ! బృందలోల !
సాధుజనపాల ! మృదుఫాల ! సత్యశీల !
కరుణతోఁగాంతు బ్రోవవే ! ముకురకపోల !
కోరి మ్రొక్కితి నీవేళ ! గోపబాల !

(అనుబంధము 28)

[ప్రవేశము: విష్ణుమూర్తి]

ఇందుముఖులారా ! మీ భక్తికెంతయు మెచ్చితిని. మీ పాతివ్రత్యమునకు సంతసించితిని. నా సేవాభాగ్యము మీకబ్బుటచే మిగుల ధన్యులైరి. కృతార్థులైరి. నారీమణులారా ! మీకెద్దియేని వరంబులయునన్న గోరుఁడు మీకది సిద్ధింపఁజేసెద.

మాండ-లక్ష్మీవల్లభా ! సచ్చిదానందతేజమగు నీదర్శనముచేఁ గృతార్థులమైతిమి. ధన్యులమైతిమి. దేవా ! నీవు వాచామగోచరుండవు—నిర్వికల్పుండవు—నిష్కళంకుండవు అవ్యయుండవు- ఆదిపూరుషుండవగు నీదర్శనభాగ్యమే మాకు వైకుంఠము. సర్వేశా ! వేదాంతవేద్యా ! ప్రాణకాంతునిఁ గోల్పోయి కడువిషాద సముద్రంబున మునుఁగుటకు సిద్ధముగనున్న మమ్ముద్ధరించి పతిభిక్షఁబెట్టి యీదుఃఖార్ణవమునుండి గట్టు వట్టింపుము. లేకున్న మత్ప్రాణకాంతునితో సహగమనమొనర్ప కృతనిశ్చయులమైయుంటిమి. నాథులులేని యనాథల రక్షించు పురాణపూరుషుండవని నీరూపునామము లెదనిల్పి ధ్యానించుచున్నారము. సచ్చిదానందమూర్తివగు నీవీ దీనురాండ్ర మొరలాలించి పతిభిక్షపెట్టుము. (నమస్కరించును)

విష్ణు—అబలలారా ! విషాదమందకుఁడు. మీమానసములు దుఃఖాగ్నియందు మ్రగ్గఁజేయకుఁడు.

మోహి-మాధవా ! సత్యభామాధవా ! నీపవిత్రచరిత్ర నామోచ్చారణచేతనేగదా ? సకల బృందారకాది బృంధముల యీప్సితంబులీడేర్చుటలు? యీలోకంబున భక్తరక్షకుండవు నీవు దక్క నెవ్వారుండిరి ? మానినీ సంరక్షణమునకై-డింభకప్రాణ రక్షణమునకై—కరిరాజ సంరక్షణమునకై--పాండవ ప్రాణ రక్షణమునకై నీవుగదా వెడలి వారల నుద్ధరించినది ? కృష్ణా ! వైకుంఠవాసా ! కాంతునిఁ గోల్పోయి స్వాంతము చింతకు జిక్కి గాసిలుచున్న మమ్ముద్ధరించి నీదాసుని ప్రాణదాన మొసంగి మా సూత్రముల నిల్పుము. భక్తజనావనా ! ఎనలేని క్షోభమందుచుంటిమి—నీపదకమలములఁ గొల్చుచుంటిమి.— నాథుని జీవితునిఁజేయ వేడుచుంటిమి—లేకున్న మమ్మునైనను నీ చక్రప్రయోగముచే హతముజేసి మా దుఃఖముఁ బాపుమని వేడుచుంటిమి. (నమస్కరింతురు)

వీర—దేవా ! రక్షింపు. మందమతినై—అజ్ఞానుండనై—యీ రాకొమరుం డుగ్గడించిన వచనంబులు విశ్వసింపక మూర్ఖచిత్తుండనై చేతులార నొకరక్కసి కీతని బలియొసంగిన పాపుఁడ—నీచుఁడ—దుష్టుఁడనగు నన్నుఁ గృతార్థునిఁజేయ నీ పురంధ్రీమతల్లుల కరుణచే భవద్దర్శనమబ్బె. దేవా ! నిరంతరము నీ పదధ్యానుండ నగు నీ దాసుని ప్రార్థన లాలించి యీ కుంభినీధవుని పునర్జీవితునిఁజేసి యీ సాధ్వీమతల్లుల సూత్రంబుల నిల్పుము. లేకున్న నీ మహాతల్లులు సైతము తనువులఁబాయ నిశ్చయించిరి. యిప్పటికే నొక్కని నిండు ప్రాణముల హానిం పఁజేసితిని. వీరు సైతము ప్రాణములఁ గోల్పోయిన నాకు స్త్రీహత్య తప్పక సంభవించును. దానిచేఁ జెప్పశక్యము గాని రౌరవాదినరకంబు లందుటయగాక యీలోకంబున లేదని లేని రుగ్మత లనుభవించుచు సంధిబంధంబులు గదల్పవశము గాక వచింపవలనుగాని బాధనందుదును. గాన కరుణించి యీ రాకొమరుని సజీవునిఁగజేసి యీ తల్లులకు పతిభిక్షఁ బెట్టి నాయఘంబు బాపుము. గాకున్న నీ కరమునం గల చక్రప్రయోగముచే యీ రాకొమరుని వెంట పయనముజేసి నన్నుగూడ బంపుము. వీరసే- (నమస్కరించును)

విష్ణు—వీరసేనా ! నీకోర్కెఁదీరెను లెమ్ము. నీ సత్యమునకును, వీరల పాతివ్రత్యమునకును, సంతసించితిని. ఈతని సజీవునిఁజేయుమనియేగదా ప్రార్థన ?

వీ-మో-మాం-చిత్తము.

విష్ణు—జగన్మోహనా ! జగన్మోహనా ! లెమ్ము. నీ ప్రియకాంతలు నీ కొఱకై నిరీక్షించుచుండిరి నిదురనుండి లెమ్ము.

(జగన్మోహనుఁడు లేచి నమస్కరించి)

శా॥ "శ్రీకృష్ణా ! యదుభూషణా ! నరసఖా ! శృంగారరత్నాకరా !
లోకద్రోహి నరేంద్రవంశదహనా ! లోకేశ్వరా ! దేవతా
నీకబ్రాహ్మణగోగణార్తిహరణా ! నిర్వాణసంధాయకా !
నీకుం బ్రొక్కెదఁ బ్రోవవే భవలతల్ నిత్యానుకంపానిధీ !"

దేవా ! గరుడవాహనా ! నీ దయారసముచే నీమె నాజాయయయ్యె. ధన్యుఁడనైతి—కృతార్థుఁడనైతి—రక్కసివాతంబడి మనినవాడ నగుటచే మిముగాంచుభాగ్యమబ్బె. వీరసేన రాజేంద్రా ! కరుణింపుము. నీ యభయమువలననే సుకృతవంతుడనైతి.

మో-మాం-నాథా ! నమస్కారము. ఏమీ మాభాగ్యము ?

విష్ణు—వీరసేన రాజేంద్రా ! ఈతఁడెవ్వఁడో యెఱుంగుదువా ? ఈమె నీపుత్రియగు "మోహిని" ఈయమ వరించిన రాకొమరుఁడీతఁడు. వినుము. ఈ మోహిని రాక్షసాపహృతయై మిగుల గాసిలుచు విషాదమందుచుండుతరి నీతఁడు మృగయావినోదార్థ మడవికేగి యలసి రక్కసి నందనోద్యానమున శయనించ నీబిడ్డ యీతని వరించి రక్కసి గృహమునకుం గొంపోయి "నన్నుజేపట్టు" మని ప్రార్థింప నీతఁడంగీకరింపకయు నీమెను రక్కసియే యనియు నమ్మకుంకెను. పిమ్మట వరిచక్కలెల్ల రక్కసిగ్రహించి యీతని సమయింప సమకట్ట నీతని ప్రాణముద్ధరించిన నారీరత్న మీమెయే. గాని యీతని విధికృతముచే రక్కసిచే మరణముఁ దప్పదయ్యె. ఆ దుష్ట రక్కసి నిన్ను నమ్మునట్లుజేసి యీతని మడియింపఁ జేసినది. వీరసేనా ! వేయేల ? ఈతఁడు నీయల్లుఁడు. ఈమె నీకూతురగు "మోహిని" ఈమె నీతని జ్యేష్ఠభార్య మాండవిదేవి పరిశుద్ధురాలు. వీరల పాతివ్రత్యముచే నీతడు పునర్జీవితుండయ్యె. ఇంక నీతని నీ యిచ్చవచ్చిన తెఱంగున గారవించుము

జగన్మోహనా ! ఇంక నీవీ సతీతిలకములంగూడి సర్వసుఖము
లందుము. మహిళామణులారా ! మీ పాతివ్రత్యమున కెం
తయు సంతసించి మీ ప్రాణకాంతుఁడగు నీతనికి ప్రాణదాన
మొసంగితిని. మీరిద మీ మనోహరునింగూడి సుఖింపుచు
నీపుడమియందు కీర్తిగాంచుఁడు. తడయరాదు నే నేగెద.

అందఱు-(నమస్కరించి) చిత్తమనుగ్రహింపుఁడు.

వీర—వైకుంఠవాసా ! మీ కరుణాకటాక్షముచే నాకు శుభము
చేకూరె. శలవొసగఁ వేడుచుంటిని.

విష్ణు—మంచిది. నే నేగెద.

గరుడవాహనమున పై కెగసిపోవును.


అందఱు- (అనుబంధము 29.)

యవనికజారును

పంచమాంకము సంపూర్ణము.

గీ॥ ధాత్రియందు భరద్వాజ గోత్రయుతుఁడు
కరము గూడూరు వంశ్యుండు ♦ ఘనయశుండు
మల్లయార్యుని పౌత్రుండు ♦ మాన్యతముఁడు
అరయ వేంకటశివకవి ♦ కాత్మజుండు
నిచ్చదీని రచించెఁ గో ♦ టీశ్వరుండు.—





జ గ న్మో హ న



అనుబంధము.

జగ— 1. హిం - తోడి . [illegible]

ఏమీ ? యి [illegible] ! [illegible]
కనులుజూ [illegible]
కనగ మనసు జడంమున - కంపమొందె [illegible]

కాపులు- 2 రాగము—తాళము

దండాలు [illegible] వరా మే-ముండలేకవచ్చాముదేవరా .
పచ్చి [illegible] లు - పాడుజేసె మృగములు
సచ్చి [illegible] న్నాము - సత్తేమిదియంత ॥దం॥
పిల్లా [illegible] - పీడించుచున్నాయి
[illegible] ళ్ళిడిసి - యింకేమి సేత్తాము ॥దం॥

జగ— 3 మోహన

కాంతా! యి [illegible] గొనవింతన్-గలెనునాకున్-గారణమేమే? ॥
తనువు [illegible] గియుండె - మనమదేమొమూరియుండె
కనగ [illegible] లుమారె-కారణంబు? కలికి! జెప్పుమ? ॥కాం॥

మాండ— 4 హిం-తోడి-ఏకతాళము

మనవినిగైకొనుమా ! శూరా ! ధీరా ! వీరా !
వనమున కరుగకుడి - వచ్చునేమొ కష్టములు
అనుమీార జరుగనున్న - పనులు జరు గకపోవ ?
ముందుగతి యెట్లుగలదో ? - మందభాగ్యరాలనేను
డెందమందు మిమ్ముబాసి - యుండలేను మానువేం ॥మ॥

ఘటో— 5 ఇంగ్లిషునోటు

ఈజగతిని నేనన్నా - గజగజవడకరె నసుగన్న
అజహరిహరసురలహా - కిన్నరు లెల్లన్ ॥ఈ॥
అసురకాంతనాదుచైద - మద్భుతంబులౌనుగా.?
[illegible] తుకపనిసల్పగ-మరువనుగా?॥ ॥ఈ॥

[illegible] షునోటు—ఏక[illegible]

పాతాకినామాట - పాటింపకుంటివ
పాపాము గీపాము - పాటింపకనునే
నీ తీ గ నిన్నంపి - ని న్నిదె భక్షింతు
నాతిరో ! గోతిరో ! - నాకడ నిలువె ॥పా॥
పెండిలిమాడవె - యండజయానరో !
మొండిగనుండిన - ఖండింతు వండింతు ॥పా॥

జగ— 7 రాగము—తా[illegible]

ఆహా ! యీావన్య మెంతో జూడ [illegible]గా ?!
మహా శ్రిమన్ వారించి మదికి - మ[illegible]గా.?
హే ! చిత్రవిచిత్ర తరులతాగుల్మ[illegible]—
నానావిధసుమకోర గుచ్ఛఫలసవ[illegible]—

వర్ణించ నాన ? దీని జూచి - వసుధనేరికిన్
ఆసుకశారికామయూర కలకంఠకంఠరవంబు—
వినవినగమనంబున కానందప్రదంబు— ॥ఆ॥

మోహి— 8. ముఖారి.

హా ! దైవమా ! ఎటులఁజేసెదో నన్నిక ॥హా॥
పడరాని శ్రమలే - పడుచుండిదీనిచే
యడరీతినేకట్టా ! - యేమిానాపాపము ? ॥హా॥

జగ— 9. హిం॥ తోడి — ఏకతాళము

ఆహా ! యీసఖనెటు మది చెదరినముదివేల్పెటు
జేసెనోభళి ! వహ్వా ! వహ్వా ! ॥ఆ॥
పొలతిని గన్గొన - గలతెంచెదెమది
జలజసాయకుఁడు నేచెను హా !
యిలపైఁ గలపైదలు లెవ్వరుదీని - సరికిగలరు ?
(ఈ) సరసిజముఖ దృక్శరములుపైనిడె నాహాహా ! ॥ఆ॥

10. * డైలాగ్.

జగ—ఓకలికి! మారు పలుకు పలుకకింకక దలిపొమ్మా! తగదుసుమ్మా
ఈకరణినితగదుసుమిా—ఓకముపకు జేరనీవువేగ మేపొమ్మా ॥ఓ॥
మోహి-హా! కఠినా హృదయ నీకు - నయ్యో! జాలిలేదటరా ?
యీకామిని నిటు వీడిపోవ - కలదెఫలముఁ జూడరా ?
జగ—ఫలముగిలమిదేమొయింగ - భయుగలైనాకు నిన్నన
జలజనయన ! నన్నుఁగోరకు - నరగపురముఁజేరవలెను ॥ఓ॥

11. * డైలాగ్

మోహి-ఈవేధీరుడని దలచితివా ? - యీాధరగలనృపులలో
నీవే ధీరుడని దలచితివా ?

ధరణియందు — తరుణులందు — వైరమొందు — దగదు ఛీ !
యేరీతినాకు దెలియకుండ — పోయెడిమార్గము సాధించగా
తీవరమా ! — సీతరమా ! — కామసుమా ? — వినుమురా ! ॥యీ॥
జగ—మానినిజనవు - మాటనువినవు - మర్యాదయంతయు సరిగా
దెలియవుగా ? రక్కసివిగా ?
మోహి-చాలుచాలింపుముక్రూరుడ ! నీ - సంగతిదెలసెనుచోరుడ
జగ—పట్టువీడుమమ్మ - పాపమింక బొమ్మ !
యిట్టుగోరకమ్మ - యింతయు క్రూరము మా॥

12. డైలాగ్.

మోహి-నన్నింకనమ్మకుపో - నరనాథ ! నీవు —నన్నింకనమ్మకపో
కలికీనిగాదని - పలుమారుబల్కినా - పాటనుమరచితివా ?
జనము — వినుము —జాలమేల ? న॥
జగ—తప్పులనెన్నాకుమా ? — తరుణీరో ! యింక త॥
అతివారో! దెలియక — నాడీతి తప్పుల —నన్యానిగానెంచకే?
మనవి — వినుము — మాటలేల ? త॥

13 డైలాగ్

మోహి-ఛీ ఛీ పోరాసిగ్గులేదా ? - స్త్రీలగోర శ్రేయమానా ?
క్షితింగలస్త్రీలంగోర బాడియాగా ? -
ఔరా ! క్షితింగల స్త్రీలంగోర బాడియాగా !
జగ—రామతామ నన్నుబ్రోవు - రాపుసేయుమేరయానె ?
పరునిహింస పాపమనెడి - పల్కుపల్కులెరుగవా ?
ఆహా ! పరునిహింస పాపమనెడి - పల్కుపల్కులెరుగవా ?

మోహి-స్త్రీలనమ్మదగునా ?
జగ—కోరిచేరినానె
మోహి-చాలుచాలుపోరా
జగ—బాలవేగరావె !
మోహి-మాటిమాటికిటులబల్కు - మతము నెవడుదెల్పెనీకు ?
మారుబల్కకీడ పోపోఛీ !
జగ—మాటలేల ? బోటివేగ - మారుకేళిదెల్పనన్ను
మందగాన - యిందురారారా.
మోహి-చాలునుచాలును - సరసంబులాడక - సరగూనపో
జగ—సరసిజానన ! - సరసములాడగ - సమయమిదియెరా॥

14 డైలాగ్

జగ—తప్పులమన్నించి దయగనుమా ప్రియా !
మోహి-తప్పులమన్నించ నేదగనో ప్రియా !
జగ—దయనుగనుమా - తరుణివినుమా - కోపాముతగునా॥త॥
మోహి-దగ్గరరాకుమా - అంటబోకుమా - తప్పానిదలచుమా॥త॥
జగ—నన్నింక శ్రమల బెట్టకేమనోహారీ !
మోహి—నిన్నెవరు శ్రమలబెట్టి కట్టివైచిరీ ?
జగ—కృపగాంచుమా గుణవతీ ! —
మోహి-అటులాడకో నరపతీ ! —
జగ—బాలా యేలీలా - యీవేళ - నిలువాగజాల
మోహి-భూపాలా ! యీలీలా — యిదిమేలా ? — తగదింక పో పో॥

15 డైలాగ్

మోహి-ఛీఛీ ! దూరంబుగాపొమ్మికన్ — దగ్గరరాకుమా —
తప్పుబల్కబోకుమా ॥ఛీ॥
రక్కసియనియు నీరాజసముంజూపెదవా ?
నేటికైననన్నోటిగాను నెంచితివా ? ॥ఛీ॥

జగ—నీగుట్టును బెట్టునునేనెరుగక - అట్టులెదలచితి
తమియించినన్ - రట్టాలబెట్టాకెమనోహారీ !
నన్ గట్టులబెట్టాకె మనోహరీ !
మోహి-లేకీ ! పల్గాకీ ! - పోకీరిమాటలనాడకు ఛీ
జగ—విల్కాలకొల్కీ ! నన్ - జిత్తజుఁడుసాధించెనే ?
మోహి-నన్నుఁగూడుమనెదవా ?
జగ—నన్నుతాంగి ! గూడవా ?
మోహి-ఔరౌరా ! యీసారినాజోలికిరాకుమా ॥ఛీ॥

16 . డైలాగ్

మోహి— నను గోరకు
జగ— నిను గోరితి
మోహి— గడుపాపము
జగ— వడిఁబ్రోవుము
మోహి— ఔర ! పాపము
జగ— నారీ ! తాపము
మోహి— పరనారిని నను గోరకు
జగ— పెరవాఁడన ? నను గూడుము
మోహి— చాలు చాలు పో
జగ— బాలా ! రా గదే
మోహి— ఔరా ! యిది తగునా ?
జగ— ఆహా ! యిది తగవా ?
మోహి— చాలు చాలు పో
జగ— యేలనన్నూ రా
మోహి— ఔర ! పో పో ఛీ !
జగ— ఆహా ! రా రా రా
మోహి— పరనారిని
జగ— పెరవాఁడన ?
మోహి— ననుగోరకు
జగ— నిను గోరితి
మోహి— పాపము—
జగ— తాపము—

ఘటో

17. రాగము

నీపలుకులు నీగిలుకులు నేవిని మదినమ్మితనుచు నెంచితివేమొ
(నా) కుటిలము వెలిబుచ్చి చనువియ - కుమతిరో! యి
ట్టులుగ జేసితివ ? - కలదంతయు వినవించుము - కా
రించను - కరుణింతును
నన్ను గానవా ! - మనసేరవా ? - కన్నుగానవా ?
య్య మెంతువా ?

18. డైలాగ్

ఘటో—ఇదియే తెలుపకమనియెదవా ? నీ కపటపుపనులిటనీ
వేతెలుపకమనియెదవా?
ఎరిగితంచు - మదిని నెంచు - మహితేవంచు దలచ ఛీ
యీవిధినాకునరుకలేక - నెట్టులీకార్యము సాధింతువే ?
తీవరమా ?-కాపరమా ?-కాదుసుమా ?-తెలుపవే ? యిది
మోహి-జననివినవు - తనయయనవు - సత్యమూ నంతియు
వినునే - తెలిపితీనినే - దాచియుంచనే -
ఘటో-చాలుచాలింపుముఖాతకీ ! నీ - సంగతితెలసెను - పాతకీ !
మోహి-రట్టుజేయకమ్మ - రాజపుత్రినమ్మ
పట్టు నమ్ముమమ్మ - పట్టెది సర్వము జ॥

ఘటో — పోకిరినగుదువా! నీకిదితగువా? మాటిమాటికీమాటనువిడవా?
నీకుమూడియే సట్టులనియెదవు-నిశాటాంగనని నీవెరుగవ ?సఖి !॥పో॥

మోహి — తల్లిరో ! నీవిటు - దండింపదగునటె ?
యుల్లమువేరుగ - నుంచకు మొక్కెద
కల్లగనంతయు - యుల్లము నెంచుము
కామినిపైనిట్టి - కయ్యము మానుము

ఘటో — వినయంబా ? యీరీతిగ ఛీ ! వినయంబా ? యీపల్కు-
లు నివినిజమానా ?-వినయమునగినయమువిరసంబానిక ఛి ॥వి॥

మోహి — పరిపరిగతులా - ప్రణుతులు జేసెద
[illegible] - [illegible] [illegible]
యీరావే నన [illegible] వాగడులినను ?
[illegible] ! [illegible]

[illegible] కుటిలాత్మ [illegible] వినయము [illegible]
నిక [illegible] వేళనిజముగ [illegible]
[illegible] సత్యము [illegible] గతి [illegible]
[illegible] పాతివ్రత్యము [illegible] పల్కగ సత్యము [illegible] ? ॥పో॥

ఘటో — 20 ఇంగ్లీషునోటు — ఆదితాళము

[illegible] - [illegible] - [illegible] - పసమీరగని -
[illegible] దయమున గ్రుంకున్-
[illegible] గెహాన్ మదకున కిందుకే
[illegible] [illegible]
[illegible] ముక్తి - మర్యాదము జేసితి - మాచిదీవేళ ని
ద్రుంచగ ॥క ని॥

మోహి — 21 ముఖారి
మోసముఁజేసెగా ! - యీసరిఘటోదరి ॥మో॥
కాంతునినమ్మించి - కాలికిగుద్ది
గొంతును గోయగను -- గోర్కెతో నుండెహా ॥మో॥

ఘటో — 22 ఇంగ్లీషునోటు — ఏకతాళము.
దానవవైరి - తాగితివోరి ! - తరిగెదనేరాచోరా
కానలజేరా - మానకక్రూరా - ప్రాణముదీతున్ జోరా॥
నరాధమక్రూరా ! ధరన్ నిన్నుదీరా జేతుకరాసిచే
ద్రుంచివైతునని దలచియుండవుక్రూరా ! ॥దా॥
చోరుడవైయీవేళా - యీనారిన్ జేరన్ వచ్చితివా ?
నిబీరముదీతున్-జూడుమురా-యీఖడ్గముతోనేద్రెంచెదరా ॥

ఘటో — 23 ఇంగ్లీషునోటు ఏకతాళము
జాలముసేయక - జంపివేనీనిని
గ్రోలుమురక్తము - గొంకకు జంకకు
చాలగశూరత - సత్వరఁజూపుము
జాలియు గీలియు - చాలించి ఖడ్గము ॥జా॥

ఘటో — 24 ఇంగ్లీషునోటు — ఏకతాళము
మింటన్ బారన్ - మంటిన్ దూరన్
వెంటన్ న్నంటిన్ - కంఠముద్రుంతున్
నీటన్ మునన్ - వీటన్ దాగన్
చేటున్ జేతున్ - చెనటికి వానికి ॥మిం॥

ఘటో — 25 బేహాగ్ రాగము — ఆదితాళము
ఆలించినద్రోవ్వపుమా - నాగతినాలించినన్ బ్రోవసూ
ఈకాంతనున్ గావవె - భూపాల ! భూపాల ! ॥ఆ॥
కాంతునిచేగడు - కస్తినిఁబొందితి
కాపాడి రక్షింపవే - ప్రాపునుఁజేరితి
కాపాడి రక్షింపవే - ధర దీనార్థి సంరక్షణా !

జగ— 26 ముఖారి

పోవుచున్నానే - భూపతియాజ్ఞచే పో॥
పోయెద యమపురి - పాలతిచే నేడిక
బాయగ ప్రాణముల్ - పద్మదళేక్షణ ! పో॥
కాలగలటీచేత - గల్గెనీవిపత్తు
జాలియులేదాహా ! - చక్రధరా ! నీకు పో॥

హం-మో— 27 హిం॥ తోడి

హా ! జగన్మోహనా ! (బాసిపోతివా ?)
పాదురక్కసిచేతనీవు - ప్రాణములనుఁ బాసినావ ?
ఏదినిన్నుగాంచు భాగ్య-మేది? పున్నెమేటులజూడనున్న ప్రియ హా॥
రాజధానివీడినీవు - రమణి నన్ను బాసివేగ
పూజనీయ యిట్టులైతో - పుడమినినేనికమడియక నేలను ? హా॥

అందరు— 28 శుద్ధబంగాళ—ఆదితాళము

హరినే వేడెద బ్రోచెగనుము
మరిమరి వేడెద - మానసమందున
కరివరదుడవుది - గనికర ముంచియు
దర్శనమిచ్చియు - తప్పక బ్రోవవ ?
హరిదాసులని - యరమరలేకను
దరిశనమిచ్చియు - ధన్యులఁజేయవె ? హ॥

అందరు— 29 మోహన

కమలాలోలా! - కలుషహరా! - కరివరదా! - సురవినుతా!
అమరానాథా! అచలగుణా! - విమలవిభా! - వితతదయా!॥
శ్రీలోలా ! శ్రితపాలా ! ఘనలీలా ! గోపబాలా !
నారదాదివందనీయ్య ఓ ... ... కమ॥
గానలోలా ! సాధుపాలా ! వేదశీలా ! మణిగణలోలా !
మౌరిజితాకారా ! మహితవిచారణ ! మానితసత్కరుణా !
కో- టీ- శ్వ- రా పోషణా ! కమ॥

మంగళము.



END OF
TITLE